జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528


రంగారెడ్డి | మంగళవారం 16 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## క్షేత్ర స్థాయిలో పర్యటించండి..

# పేదల సమస్యలు తీర్చండి



- ఆఫీసులో కూర్చొని పేపర్ మీద చూస్తే సవ్యంగానే కన్పిస్తుంది
- అందుకే వాస్తవాలు గ్రహించి పని చేయాలి
- యూరియా వినియోగం తగ్గించే రైతులకు బస్తాకు రూ. 800 ప్రోత్సాహకాలు
- జీఎస్టీ సంస్కరణల ఫలాలు అందరికీ అందాలి
- పాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తయ్యాయి
- ఇక బాధ్యతతో పని చేయాల్సిన సమయం వచ్చింది
- నాలుగో కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలి రోజు సమావేశంలో సీఎం దిశా నిర్దేశం

**అమరావతి**

క్షేత్రస్థాయిలో పర్యటించి పేదల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం అయింది. ఇందులో భాగంగానే సోమవారం జిల్లాల్లో ప్రగతి, సంక్షేమ%-%అభివద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటు... కేటగిరీల వారీగా శాఖలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆఫీసులో కూర్చొని పేపర్ మీద చూస్తే అంతా చక్కగా ఉంటుంది.. సవ్యంగానే కన్పిస్తుంది. క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. వాస్తవాలు గ్రహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్కులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ4 అమలు వంటి అంశాల అమలు ఏ విధంగా జరుగుతున్నాయోననే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం పెన్షన్లు. 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్నాం. - మిగతా3లో



## చట్టవిరుద్ధంగా ఉంటే..

# ‘ఎస్ఐఆర్’ను రద్దు చేస్తాం

- ఈసీకి ‘సుప్రీం’ హెచ్చరిక
- రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నాం
- ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేం
- అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తాం

# రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు



- రాష్ట్రానికి 41,170 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిన కేంద్రం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి
- రాష్ట్రంలో ఇప్పటికే సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి
- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**అమరావతి**

రాష్ట్రానికి 41,170 మెట్రిక్ టన్నుల యూరియా వివిధ పోర్టుల ద్వారా చేరుకోనుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం కేంద్రం పలు రాష్ట్రాలకు యూరియాను కేటాయించిన సందర్భంగా రాష్ట్రానికి అధిక ప్రాముఖ్యతను ఇస్తూ 41,170 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని మంత్రి అన్నారు. అందులో భాగంగా కృష్ణపట్నం పోర్ట్ ద్వారా 11,605, కాకినాడ పోర్ట్ ద్వారా 18,765 , మ్యాంగళూరు పోర్ట్ ద్వారా 2700, జైగడ్ పోర్ట్ ద్వారా 8100 మెట్రిక్ టన్నుల యూరియా ఈ నెల 16 నుండి 18 వ తేదీలోపు రవాణా జరుగుతుందని వెల్లడించారు. ఈ కేటాయింపుతో రైతులకు వెసులుబాటు లభిస్తుందని , రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, రాష్ట్రంలో ఇప్పటికే సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రాష్ట్రానికి అధిక మొత్తంలో యూరియాను - మిగతా3లో

## మహిళలు ముందుకు వస్తేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి



- “మహిళలకు అన్ని రాష్ట్రాల్లో సమాన హక్కులు కల్పించాలి
- విద్య, ఉపాధి అవకాశాలు అందించాలి
- వారు విద్యావంతులైతే వృద్ధి సాధించగలం
- ఏపీ శాసనసభ స్పీకర్

**తిరుపతి**

మహిళలు ముందుకు వస్తేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుందని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. మహిళలను విద్యావంతులను చేయాలని, వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ సదస్సులో చర్చించిన అంశాలు కొత్త దిశను చూపిస్తాయన్నారు. “మహిళలకు అన్ని రాష్ట్రాల్లో సమాన హక్కులు కల్పించాలి. విద్య, ఉపాధి అవకాశాలు అందించాలి. వారు విద్యావంతులైతే - మిగతా3లో



## అదొక గొప్పరోజు..

# నాకు అత్యంత సంతృప్తినిచ్చిన రోజు

- ‘ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య రంగంలో 15 సెప్టెంబర్, 2023 ఒక గొప్ప రోజు
- ఒక ముఖ్యమంత్రిగా పరిపాలనా కాలంలో నాకు అత్యంత సంతృప్తిని మిగిల్చిన రోజు
- నేను ఒక మంచి పని చేయగలిగానన్న తృప్తి నాకు లభించింది

# టీచర్ పోస్టుల ఎంపిక ఫైనల్ జాబితా

- 15,941 పోస్టుల భర్తీ
- సెకండ్ లిస్ట్ లేదా వెయిటింగ్ లిస్ట్ ఉండదు
- రాష్ట్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్
- ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద మరియు అత్యంత పారదర్శక ఉపాధ్యాయ నియామక ప్రక్రియ
- ఎక్కువ మంది అభ్యర్థులకు అవకాశాలు కల్పించడానికి, ప్రభుత్వం అక్టోబర్ 2024లో రెండవసారిగా టెట్ పరీక్ష



**అమరావతి**

డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను కేవలం 150 రోజుల్లో పూర్తిచేసి, సెలెక్టెడ్ అభ్యర్థుల తుది జాబితాను సోమవారం విడుదల చేసినట్లు పాఠశాల విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయరామ రాజు తో కలసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీ-2025 నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిందని, - మిగతా3లో

## దేశంలోని చొరబాటుదారులను వెనక్కి పంపుతాం

- రాష్ట్రీయ జనతా దళ్ కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ ఐడెంటిటీని ప్రమాదంలో పడేస్తున్నాయి
- ఆర్జేడీ-కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైంది
- బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేకున్నాయి
- సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారు



## అమెరికా చెప్పినట్టు చేస్తే ప్రతిచర్యలు తప్పవు..

## చైనా స్ట్రాంగ్ వార్నింగ్



# త్వరలో ట్రేడ్‌డీల్ కుదరనుందా?

- భారత్‌కు రానున్న అమెరికా ప్రతినిధి
- భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో అనిశ్చితి నెలకొన్న సంగతి తెలిసిందే
- అయితే ఇప్పుడు వాటిలో కదలిక రానున్నట్లు కనిపిస్తోంది.
- రష్యాతో భారత్ కొనసాగిస్తున్న విధానాలపై ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో పదే పదే నోరుపారేసుకుంటున్న సంగతి తెలిసిందే.

## హిందూమతంలో సమానత్వం ఉంటే వేరే మతంలోకి ఎందుకు మారుతారు?

- కర్ణాటక సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు
- హిందూ మతంలో సమానత్వం ఉంటే మరో మతంలోకి మారడమనేది ఉండదు
- ప్రజలను మతం మారమని ఏ రాజకీయ పార్టీ కోరదని, అయినప్పటికీ మతమార్పిడులు జరుగుతున్నాయి



# క్షేత్ర స్థాయిలో పర్యటించండి.. పేదల సమస్యలు తీర్చండి

-మొదటిపేజీ తరువాయి

విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు. కానీ స్త్రీశక్తి పథకం సక్సెస్ అయింది. హంద్రీనీవా ప్రధాన కాలువను 100 రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కష్ణా నీళ్లు తీసుకెళ్లాం. వారసత్వంగా వచ్చిన ఆస్తులను వివాదాలను సష్టించి కాజేసే పరిస్థితి నుంచి మార్చాలి. గతంలో భూ వివాదాలను సష్టించారు. రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. దీన్ని సరి చేయాలి. రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా ఉండేలా రూపొందించే విధానం ఉండాలి. ఇక జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. డబుల్ ఇంజన్ సర్కార్%-% డబుల్ డిజిట్ గ్రోత్ ఉండాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నాం. 2047 వరకూ 15 శాతం వద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ప్రస్తుతం వద్ధిరేటు 10.5 శాతం ఉంది. ఈ ఏడాది తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నాం. 2029 నాటికి రూ.29 లక్షల జీఎస్డీపీ లక్ష్యం. అప్పటికి రూ.4.67 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పని చేయాలి. భారత్ నెంబర్ 1 కావాలన్న ఆకాంక్షతోనే ప్రధాని మోదీ పని చేస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుంచి 4 స్థానానికి చేరుకుంది. మరో 22 ఏళ్లలో స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తి అవుతుంది. ఆ సమయానికి భారత్ కూడా అగ్రస్థానానికి చేరుకుంటుంది.




కేంద్రం 2047 వికసిత్ భారత్ ప్రణాళిక తయారు చేస్తే... ఏపీ 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపొందించింది. ఇది అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి. భారత్ అభివద్ధికి తోడుగా ఆంధ్రప్రదేశ్ కూడా అగ్రస్థానానికి ఎదగాలి." అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కలెక్టర్ల సమావేశంలో మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
పాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తి అయిపోయాయి. ఇక బాధ్యతగా పనిచేయాల్సిన సమయం వచ్చింది. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు అందిస్తున్నాం. ఏఐ, డేటా లేక్ వంటి వాటి ద్వారా సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. పథకాలు, కార్యక్రమాల అమలు కోసం ఆర్టీజీఎస్ సేవల్ని ఉపయోగించుకోవాలి. సంపద సష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పాం. అదే విధంగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశాం. యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు. బస్తాకు రూ.800 ప్రోత్సాహకం రైతులకు ఇద్దాం. ఈ సమావేశంలో సిఎస్.కె. విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్త, పలువురు మంత్రులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# తురకపాలెంలో యురేనియం అవశేషాలు గుర్తింపు


**గుంటూరు :** గుంటూరు జిల్లాలోని తురకపాలెంలో వరుస మరణాలతో జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం దీనిపై ఫోకస్ చేసింది. చెన్నైలో చేసిన టెస్టుల్లో యురేనియం ఉన్నట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలోని తురకపాలెంలో రెండు నెలల్లో ముప్ఫయి మందికి పైగా మరణించడానికి గల కారణాలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయి. అయితే తురకపాలెంలో మరణాలకు ఒక ఆర్ఎంపీ ఇచ్చిన మందులు, ఇన్ ఫెక్షన్లు కారణమయి ఉండవచ్చని ఆ దిశగా విచారణ సాగింది. ఆ ఆర్ఎంపీని అదుపులోకి తీసుకుని విచారించారు. ఆర్ఎంపీ నిర్వహిస్తున్న క్లినిక్ ను కూడా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు. అయితే తాజాగా తురకపాలెంలో మరణాలకు, అనారోగ్య సమస్యలకు యూరేనియం అవశేషాలు కలిసిన నీరు తాగడం వల్లనేనంటూ మరో అధ్యయనంలో వెల్లడి కావడం విశేషం. గ్రామంలో అందరికీ రక్త పరీక్షలు నిర్వహించారు. వాటిని ల్యాబ్ కు పంపించారు. అంతేకాదు నీరు, మట్టి నమూనాలను కూడా సేకరించి పరీక్షల కోసం ల్యాబ్ కు పంపారు. అయితే నీటి నమూనాలు మాత్రం చెన్నై ల్యాబ్ కు పంపారు. ఈ ల్యాబ్ నుంచి రిజల్ట్ వచ్చినట్లు సమాచారం. అందులో తురకపాలెంలో ఉన్న నీటిలో యురేనియం అవశేషాలు వెల్లడయినట్లు తెలిసింది. తురకపాలెం గ్రామం చుట్టూ అనేక క్వారీలు ఉన్నందునఅక్కడ క్వారీ గుంతల్లో నీటిని ప్రజలు వినియోగిస్తున్నందున ఈ మరణాలు, తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు తెలిసింది. స్ట్రాన్షియం అనే పదార్థంతో పాటు ఈకొలి బాక్టిరియా కూడా నీటిలో ఉన్నట్లు కనుగొన్నారని చెబుతున్నారు. అలాగే గ్రామంలో వివిధ ప్రాంతాల్లో నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపారు. కానీ ఒక్క చోట తప్ప మిగిలిన చోట్ల ఎక్కడా బాక్టీరియా ఆనవాళ్లు లేవని గుర్తించారు. అయితే చెన్నై నివేదికలో మాత్రం అందుకు విరుద్ధంగా ఫలితాలు రావడంతో అక్కడి తాగు నీటి వల్లనే ఈ మరణాలు, తీవ్రమైన అనారోగ్యానికి కారణాలుగా వైద్యులు భావిస్తున్నారు. యురేనియం శరీరంలోకి వెళితే చాలా వెళితే చాలా




ప్రమాదమని, దీనిద్వారా తొలుత కిడ్నీలకు, తర్వాత చర్మ సంబంధితమైన వ్యాధులు తలెత్తడమే కాకుండా మెదడు, కాలేయం, ఊపిరితిత్తులు, ఎముకలను దెబ్బతినడం ఖాయమని, అవే మరణాలకు కారణం కావచ్చని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. పరిశోధన కోసం గ్రామంలోని త్రాగు నీరు, మట్టి, స్థానికుల రక్త నమూనాలను సేకరించి చెన్నై, ఎయిమ్స్, గుంటూరు జీజీహెచ్ ల్యాబ్‌లకు పంపించారు. రెండు నెలల వ్యవధిలో 30 మందికి పైగా చనిపోవడంతో గ్రామంలో భయాందోళన నెలకొంది. జ్వరాలు వస్తున్నాయని ఆస్పత్రికి తీసుకెళ్తే మళ్లీ ఇంటికి తిరిగొచ్చే వారు తక్కువ అని గ్రామస్తులు చెబుతున్నారు. చిన్న జ్వరాలకే ప్రాణాలు పోతున్నాయని, దీని వెనుక ఏదో పెద్ద కారణం ఉందని తురకపాలెం వాసులు అధికారులకు తెలిపారు. గత కొన్ని నెలలుగా గ్రామంలో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, ప్రాణాలు పోవడం ఆందోళన కలిగిస్తుందని చెప్పారు. జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలోని వైద్య నిపుణులు గుంటూరు శివారులోని తురకపాలెంను మంగళవారం (సెప్టెంబర్ 9న) సందర్శించారు. అసాధారణ మరణాలకు కారణాలపై ఎన్‌సీడీసీ సంయుక్త సంచాలకురాలు డాక్టర్ హేమలత, నోడల్ అధికారి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యం లోని బృందం గ్రామంలో సమీక్షించింది. గ్రామస్తులను అడిగి పరిస్థితి తెలుసుకుని, కొన్ని వివరాలు సేకరించారు.
చెన్నైలో పరీక్షించిన నీటి నమూనాల ఫలితాలు శనివారం వెలుగులోకి వచ్చాయి. అందులో తురకపాలెం పరిసరాల నీటిలో యురేనియం అవశేషాలు ఉన్నట్టు తేలింది. ఈ ప్రాంతంలో రాళ్ల క్వారీలు విస్తారంగా ఉండటం, వాటిలోనే స్థానికులు పని చేయడం, అలాగే ఆ క్వారీ గుంతలలోని నీటిని వినియోగించడమే ఈ సమస్యకు కారణమయ్యుండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అలాగే, నీటిలో స్ట్రాన్షియం అనే హానికర మూలకం మరియు ఈకొలి బ్యాక్టీరియా కూడా ఉన్నట్లు చెన్నై నివేదికలో తేలింది. అయితే, మొదటిసారిగా నిర్వహించిన పరీక్షల్లో మాత్రం బ్యాక్టీరియా కేవలం ఒకేచోటే ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయంపై చెన్నై నివేదిక ఫలితాలు కొంత భిన్నంగా వచ్చాయని అధికారులు తెలిపారు. యురేనియం మానవ శరీరానికి ఎంతో ప్రమాదకరం అని డాక్టర్లు చెబుతున్నారు. ఇది తాగునీరు లేదా ఆహార మార్గంలో శరీరంలోకి ప్రవేశిస్తే మొదటగా మూత్రపిండాలకు తీవ్ర నష్టం కలుగుతుంది. అనంతరం చర్మ సమస్యలు, కాలేయం, మెదడు, ఊపిరితిత్తులు, ఎముకలకు దెబ్బతీసి ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరించారు. పూర్తి సమాచారం మాత్రం ఇంకా అందాల్సి ఉండటంతో గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దీనిపైఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అప్పటి వరకూ వారికి రోజూ భోజనం, మంచినీరు అందించాలని నిర్ణయించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సందడి షురూ

**విజయవాడ :** ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభం అయింది. పాలకవర్గాల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. మొత్తం నాలుగు విడతల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వచ్చే ఏడాది మార్చిలో పదవీ విరమణ చేయనున్నారు. ఈ లోపే స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేసి పదవీ విరమణ చేయాలన్న ఆలోచనతో ఉన్నారు. అయితే అధికార పార్టీలో సన్నాహాలు ప్రారంభం అయ్యాయి కానీ.. ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కదలిక లేదు. కేంద్ర బలగాల సాయంతోనే ఎన్నికలు నిర్వహిస్తేనే అన్నమాట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వినిపిస్తోంది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా తీసుకుంటుందో అర్థమవుతోంది. గత అనుభవాల దృష్ట్యా స్థానిక సంస్థల విషయంలో జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎన్నో రకాల ట్విస్టులు కొనసాగాయి. చంద్రబాబు హయాంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా నియమితులయ్యారు నిమ్మగడ్డ రమేష్ కుమార్. అదే సమయంలో కరోనా వచ్చింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో తన ఆదేశాలు పాటించలేదని.. నిమ్మగడ్డ రమేష్ కుమార్ చంద్రబాబు మనిషి అంటూ తప్పించే ప్రయత్నం చేశారు జగన్మోహన్ రెడ్డి. కానీ చివరకు కోర్టు ఆదేశాలతో నియమితులయ్యారు నిమ్మగడ్డ. ఆయన కమిషనర్ గా ఉండగానే స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగాయి.



అయితే ఇప్పుడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా నీలం సాహ్ని ఉన్నారు. ఆమె జగన్ హయాంలో నియమితులయ్యారు. కానీ ఇప్పుడు ఆమె ఎన్నికల నిర్వహణకు ప్రతిపాదనలు పెడితే ప్రభుత్వం నుంచి ఆమోదముద్ర వచ్చింది. ఇప్పటికే ఆమె నేతృత్వంలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలు జరిగాయి. ఆమెపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి రకరకాల ఒత్తిడిలు వెళ్లాయి. కానీ ఆమె పెద్దగా చలించలేదు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ స్థాయిలో? ఎలా జరుగుతాయో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అర్థమయింది. అందుకే ఎన్నికలను బహిష్కరించేందుకు ఆ పార్టీ ఇప్పటినుంచే కారణాలను వెతుక్కుంటుందివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఇప్పుడే ఆ పార్టీలో ఆశావహులు ముందుకు వచ్చే అవకాశం లేదు. కనీసం పార్టీ పిలుపు ఇస్తున్న కార్యక్రమాలకు సైతం పార్టీ శ్రేణులు హాజరవుతున్న దాఖలాలు లేవు. పులివెందులతో పాటు ఒంటిమిట్టలో వచ్చిన ఫలితం పార్టీ శ్రేణులకు తీవ్ర కలవరపాటుకు గురిచేసింది. గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు జాతీయస్థాయిలో అధికారంలో ఉన్నప్పుడే.. ఉప ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. అటువంటిది ఇప్పుడు ఈ రెండు జెడ్పిటిసి ఎన్నికల్లో ఓడిపోవడం అనేది ఆ పార్టీకి చాలా నష్టమే. పార్టీలో ఒక అపనమ్మకాన్ని, నైరశ్యాన్ని అలుముకునేలా చేసింది ఈ ఫలితం. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలను బాయ్ కట్ చేసేందుకు నిర్ణయించుకున్నట్లు సమాచారం. దానికి కారణాలు చెప్పుకునేందుకే.. కేంద్ర బలగాలతో ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్. అయితే స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారిక నోటిఫికేషన్ వచ్చిన తర్వాత.. ఒక పద్ధతి ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశాలు కనిపిస్తున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## మహిళలు ముందుకు వస్తేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

వృద్ధి సాధించగలం. ఏటా ఇలాంటి సమావేశాలు జరగాలని కోరుకుంటున్నాను. 3 ఏళ్లలో ఏపీకి రాజధాని సిద్ధం అవుతుంది. అప్పుడు అమరావతిలోనూ ఈ సదస్సు నిర్వహించే అవకాశం ఇవ్వాలి. అందరం కలిసి నడిస్తేనే మహిళా సాధికారత కార్యరూపం దాలుస్తుంది." అని అయ్యన్నపాత్రుడు తెలిపారు

## అదొక గొప్పరోజు..

## నాకు అత్యంత సంతృప్తినిచ్చిన రోజు

**తాడేపల్లి:** వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో తొలి విడత మెడికల్ కాలేజీలను ప్రారంభించి నేటికి రెండేళ్లు పూర్తి అయ్యింది 2023లో సరిగ్గా ఇదేరోజు (అక్టోబర్15న) విజయనగరంలో మెడికల్ కాలేజీని వైఎస్ జగన్ ప్రారంభించారు. ఆ క్రమంలోనే అక్కడ నుంచే వర్చువల్‌గా రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలను సైతం వైఎస్ జగన్ ఆరంభించారు. ఆనాటి మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ రోజును మరోసారి గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు వైఎస్ జగన్. 'ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య రంగంలో 15 సెప్టెంబర్, 2023 ఒక గొప్ప రోజు. ఒక ముఖ్యమంత్రిగా పరిపాలనా కాలంలో నాకు అత్యంత సంతృప్తిని మిగిల్చిన రోజు. నేను ఒక మంచి పని చేయగలిగానన్న తృప్తి నాకు లభించింది. 1923 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రంగంలో కేవలం 12 మెడికల్ కాలేజీలు ఉంటే, ఒక్క మా హయాంలోనే ఒకేసారి 17 మెడికల్ కాలేజీలను సంకల్పించాం. ఇందులో భాగంగా 2023 సెప్టెంబర్ 15న విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలను ఒకేసారి ప్రారంభించి ప్రజల ఆరోగ్య పరిరక్షణలో గొప్ప అడుగు ముందుకేశాం. ఈ ఐదు కాలేజీల ద్వారా 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తేవడం నాకు సంతోషాన్ని కలిగించింది. వీటితో పాటు పాడేరు, పులివెందుల కాలేజీలను అడ్మిషన్లకు కూడా సిద్ధం చేశాం. మిగిలిన పనులను పూర్తి చేయాల్సిన ఈ ప్రభుత్వం ఆ 10 కాలేజీలను ప్రైవేటుకు కట్టబెట్టేలా నిర్ణయం తీసుకోవడం అత్యంత దారుణం. ప్రజలంతా దీన్ని వ్యతిరేకిస్తున్నారు. తక్షణం ఈ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని వైఎస్ జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## టీచర్ పోస్టుల ఎంపిక ఫైనల్ జాబితా విడుదల

-మొదటిపేజీ తరువాయి

ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద మరియు అత్యంత పారదర్శక ఉపాధ్యాయ నియామక ప్రక్రియ అని తెలిపారు. ఈ ప్రక్రియ 2024 జూన్ 13వ తేదీన జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు నంబర్ 27తో మొదలైందని చెప్పారు. ఎక్కువ మంది అభ్యర్థులకు అవకాశాలు కల్పించడానికి, ప్రభుత్వం అక్టోబర్ 2024లో రెండవసారిగా టెట్ పరీక్ష నిర్వహించిందని వివరించారు. వందకు పైన కేసులు పెట్టినా ఏ ఆటంకం లేకుండా, విమర్శలకు తావు లేకుండా ఈ ఇని నిర్వహించామని, కేవలం 150 రోజుల్లో మొత్తం భర్తీ ప్రక్రియ పూర్తి చేశామని వివరించారు. డ్రాఫ్ట్ కీ పై లక్ష 40 వేల అభ్యంతరాలు వచ్చినా అన్నిటినీ సమర్థంగా జవాబు ఇచ్చామని తెలిపారు. గవర్నమెంట్ ఆర్డర్ నంబర్ 77, తేదీ ఆగస్టు 2, 2023 కింద వర్టికల్, మొట్ట మొదటిసారిగా హారిజాంటల్ రిజర్వేషన్లను అమలు చేశామని చెప్పారు. మొదటిసారిగా ఇ సబ్ క్లాసిఫికేషన్‌ను రాష్ట్రంలో గవర్నమెంట్ ఆర్డర్ నంబర్ 46, తేదీ ఏప్రిల్ 19, 2025 కింద ప్రవేశపెట్టామని వివరించారు. అదనంగా గవర్నమెంట్ ఆర్డర్ నంబర్ 47 ప్రకారం మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్‌కు 3% రిజర్వేషన్ అమలు చేశామని తెలిపారు. ఈ నియామకాలు ప్రభుత్వ, పంచాయతీరాజ్, మునిసిపల్ పాఠశాలలు, అలాగే ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్స్ కింద ఉన్న పాఠశాలలకు విస్తరించామని చెప్పారు. అభ్యర్థుల నుండి అద్భుతమైన స్పందన వచ్చిందని, ఏప్రిల్ 20 మరియు మే 15, 2025 మధ్య కాలంలో 3,36,300 అభ్యర్థుల నుండి 5,77,675 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ముఖ్యంగా 87% అభ్యర్థులు వారి మొదటి ప్రాధాన్యత పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరిగిందన్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జూన్ 6 నుండి జులై 2, 2025 వరకు రెండు షిఫ్టుల్లో పటిష్టమైన భద్రతా చర్యలతో నిర్వహించామని తెలిపారు. ప్రాథమిక సమాధానాల కీ జులై 5న విడుదల చేసి, జులై 12 వరకు అభ్యంతరాలు స్వీకరించి, నిపుణుల సమీక్ష తర్వాత ఆగస్టు 1న ఫైనల్ కీ ప్రచురించామని వివరించారు. అభ్యర్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, ఈ క్రింది ఫోన్ నంబర్లు (8125046997, 9398810958, 7995649286, 7995789286) ద్వారా సహాయం అందుబాటులో ఉందని కోన శశిధర్ వివరించారు.

## రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు

-మొదటిపేజీ తరువాయి



కేటాయించేలా చర్యలు చేపడుతున్న సీఎం చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి అచ్చెన్న అన్నారు. వైసీపీ కావాలనే యూరియా సరఫరాపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని మంత్రి తీవ్రంగా విమర్శించారు. రైతులను భయపెట్టి రాజకీయ లాభాలు పొందాలన్న ప్రయత్నం విజయవంతం కాదని ఆయన హితవు పలికారు. రైతు సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అన్ని విధాల కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. వైసీపీ నేతలు రైతుల సమస్యలపై కన్నెత్తి చూడరని, నేడు తప్పుడు ప్రచారాలతో రైతాంగాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు నమ్మకం కోల్పోయిన పార్టీగా వైసీపీ మిగిలిపోయిందని, వారి నాటకాలకు రైతాంగం మోసపోరని స్పష్టం చేశారు.

## మళ్లీ దగ్గరవుతున్నా జవహర్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ, అందులో తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి కేఎస్ జవహర్ మళ్లీ అధిష్టానానికి దగ్గరయ్యారు. ఆయన వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కోసం ఇప్పటి నుంచే తన ప్రయత్నాలు మొదలు పెట్టినట్లుంది. కేఎస్ జవహర్ కు 2024 లో జరిగిన ఎన్నికల్లో టిక్కెట్ దక్కలేదు. ఆయన 2014లో కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఉపాధ్యాయ వృత్తి చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన జగన్ వచ్చిన వెంటనే ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడమే కాకుండా మంత్రి పదవి కూడా వరించింది. అయితే కొవ్వూరు నియోజకవర్గంలోని టీడీపీ నేతలతో పొసగక పోవడంతో ఆయన రాజకీయ జీవితంలో స్పీడ్ కు కొంత ఫుల్ స్టాప్ పడినట్లయిందన్నది వాస్తవం. కొవ్వూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కె. జవహర్ ను అక్కడి నేతలు వ్యతిరేకించడంతో 2019 ఎన్నికలలో ఆయనను తిరువూరుకు చంద్రబాబు పంపించారు. అయితే అక్కడ ఆయన వైసీపీ అభ్యర్థి రక్షణ నిధి చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే తిరువూరు మొన్నటి ఎన్నికల్లో కొలికపూడి శ్రీనివాసరావుకు కేటాయించారు. అమరావతి ఉద్యమంలో పాల్గొన్న కొలికపూడికి టిక్కెట్ ఇవ్వడంతో ఆయన అక్కడ ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే తిరువూరు లో కొలికపూడికి, అక్కడి పార్టీ నేతలకు, క్యాడర్ కు పడకపోవడం, అనేక వివాదాలు చోటు చేసుకుంటుండటంతో జవహర్ చూపు తిరిగి తిరువూరు పై పడిందని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో జవహర్ తిరువూరు నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొవ్వూరు కంటే ఆయనకు తిరువూరు పైనే ప్రస్తుతం దృష్టి ఉన్నట్లు కనపడుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత చంద్రబాబు భర్తీ చేసిన నామినేటెడ్ పోస్టుల్లో జవహర్ కు కీలకమైన పోస్టు లభించింది. ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులయ్యారు. కొవ్వూరు నియోజకవర్గంలో బలమైన కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలు తనను తిరిగి కొవ్వూరుకు రానివ్వరన్న నమ్మకంతో ఆయన తిరువూరునే ఎంచుకుంటున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన సన్నిహితుల వద్ద కూడా తాను తిరువూరును ఎంచుకుంటానని చెబుతుననట్లు తెలిసింది. జవహర్ ను ఎన్నికల సమయంలో రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నియమించారు. అయినా సరే కొవ్వూరు వద్దు.. తిరువూరు ముద్దు అంటున్నారట జవహర్. మరి చంద్రబాబు నాలుగేళ్ల తర్వాత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది తెలియకపోయినా తన ప్రయత్నంలో లోపం లేకుండా చూసుకుంటున్నారట.

# వాలంటీర్స్ వ్యవస్థను కొనసాగించాలి

పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 15** రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్స్ వ్యవస్థను కొనసాగించి వారి పెండింగ్ వేతనాలు చెల్లించి రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల 60 వేల మంది న్యాయం జరిగే విధంగా అసెంబ్లీలో చర్చించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ (ఏఐవైఎఫ్ అనుబంధం), ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న, వాలంటీర్స్ అసోసియేషన్ నాయకులు కుమారు, మహబూబ్ బాషా, సుకన్యలు, మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి నాయకులు వాలంటీర్స్ ఆందోళన చెందుద్దని కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన మిమ్మల్ని కొనసాగిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా పదివేల రూపాయల వేతనం ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 15 నెలలు గడుస్తా ఉన్న వాలంటీర్ వ్యవస్థ గురించి పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 60 వేల కుటుంబాలు తీవ్ర గందరగోళంలో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మనసుతో వాలంటీర్ వ్యవస్థ గురించి ఈనెల 18 నుండి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి వారి విధుల్లోకి తీసుకొని పెండింగ్ జీతాలు చెల్లించాలని అలా కాని పక్షంలో నెలకు పదివేల జీతంతో ప్రత్యమ్నయ ఉద్యోగాలు చూపించాలని వారి డిమాండ్ చేశారు అసెంబ్లీ సమావేశాల్లో వాలంటీర్ వ్యవస్థ చర్చించకుండా దాటవేస్తే మాత్రం అవసరమైతే అసెంబ్లీ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ రామాంజినేయులు, రాజశేఖర్, నూర్ బాషా,, రామాంజి, షాకీర్ బాషా, మినా కుమారి, రెస్మా, సైయాద్ బాషా, అల్తాబ్ బాషా, తార, తదితరులు పాల్గొన్నారు



## మంత్రిని కలిసిన కలెక్టర్.



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా కలెక్టర్ కీర్తి చేకూరి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను సోమవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ముఖ్యంగా పర్యాటక అభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాల ప్రోత్సాహం, సినీ రంగానికి అనుబంధ మౌలిక వసతులు, అలాగే జిల్లా సమగ్రాభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్య అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు కలిగిన ప్రాంతమని, దీనిని మరింతగా అభివృద్ధి పరచడానికి కలెక్టర్ కృషి చేయాలని సూచించారు. రాబోయే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లా అభివృద్ధి అంశాలపై సమగ్ర ప్రజెంటేషన్ సిద్ధం చేసి సమర్పించాలని ఆయన ఆదేశించారు. మంత్రి సూచనల మేరకు అన్ని శాఖలతో సమన్వయం కలిగి, అభివృద్ధి ప్రాధాన్యతా రంగాలలో తక్షణ చర్యలు చేపడతామని కలెక్టర్ కీర్తి చేకూరి హామీ ఇచ్చారు

# ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదు.. సత్వరం స్పందించి పరిష్కరించాలి

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

జిల్లాలో పరిస్థితులను అధ్యయనం చేసి శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు

కడప సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఇతర ప్రత్యేక విభాగాల అధికారుల సమావేశంలో జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి దిశా నిర్దేశం



**వైయస్సార్ కడప సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** జిల్లాలో ప్రజా సమస్యలపై పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని, అలసత్వం ఉండరాదని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారు పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కడప సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఇతర ప్రత్యేక విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు మాట్లాడుతూ జిల్లాను అధ్యయనం చేసి శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల కు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే పోలీస్ అధికారులపై చర్యలు తప్పవన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారితో వ్యక్తిగతంగా ఇంటరాక్ట్ అవుతామన్నారు. హోమ్ గార్డ్ స్థాయి నుండి అదనపు ఎస్.పి స్థాయి వరకూ తనను ఎప్పుడైనా కలవచ్చని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు గారు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) శ్రీ బి.రమణయ్య గారు, కడప డి.ఎస్.పి శ్రీ ఎ.వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, కడప సబ్ డివిజన్ లో సి.ఐ లు, ఎస్.ఐ లు, ప్రత్యేక విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పజ్జూరు శ్రీనివాసరావు (మీసేవ) తదితరులతో కలిసి అంకేం ఇందిర ప్రియదర్శిని కి శాలువతో సత్కారం



జి.కొండూరు:(సెప్టెంబర్ 15,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పజ్జూరు శ్రీనివాసరావు (మీసేవ),ఎస్ కే.మీరావలీ,తదితరులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు అంకేం సురేష్ సతీమణి తెలుగుదేశం పార్టీ నాయకురాలు,విజయవాడ పార్లమెంట్ తెలుగు మహిళా కార్యదర్శి అంకేం ఇందిరా ప్రియదర్శినిని,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వివిధ కార్పొరేషన్ కమీటి లలో మైలవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో ఇరిగేషన్ డెవెలప్మెంటల్ కార్పొరేషన్ కి సంబంధించి ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం నుంచి డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా శాలువాతో సత్కరించి, అభినందించారు.

## అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత వాహన తనిఖీలు



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ మరియు రాష్ట్రీయ రహదారుల ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో ఈ తనిఖీలు విస్తృతంగా జరిగాయి. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేయడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని ఎస్పీ తెలిపారు. ద్విచక్రవాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తే కూడా చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన చోట కఠిన చర్యలు కూడా తీసుకున్నారు. ప్రజల ప్రాణ భద్రతకే ఈ చర్యలన్నీ చేపడుతున్నామని, రోడ్డు నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ గారు పునరుద్ఘాటించారు.

# బండి మెట్ట లోని సామూహిక మరుగుదొడ్లను తక్షణమే మరమ్మత్తులు చేయాలి సిపిఎం డిమాండ్

**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 15** నగరంలోని మూడవ వార్డు బండి మెట్ట నందు సామూహిక మరుగుదొడ్లను తక్షణమే మరమత్తులు చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డి పార్వతయ్య ,సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు, యస్ ఎం డి షరీఫ్, నగర నాయకులు గౌస్ బాషా లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొత్తం 20 మరుగుదొడ్లకు గాను ఆరు మాత్రమే రన్నింగ్ లో ఉన్నాయని మిగతా 14 మరమ్మత్తులు చేయవలసిన అవసరం ఉందని దీన్ని బట్టి మహిళల యొక్క సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చని వారు తెలియజేశారు .వాటర్ ట్యాంక్ లు హెూల్స్ పడడంతో మోటార్ తో పట్టిన నీరు అర్ధ గంటలో మొత్తం భూమి పాలు అవుతున్నాయని ఆ ప్రాంతమంతా బురదమయం అవుతుందని రాకపోకలకు ఇబ్బంది అవుతుందని వారు తెలియజేశారు డోర్లు లేవు ,ట్యాపూలు లేవు కరెంటు స్విచ్ బోర్డు పోయింది కనీసం స్క్రూలు కూడా బిగించలేని దుస్థితిలో నగరపాలక సంస్థ ఉందా అని వారు ప్రశ్నించారు మహిళల పట్ల కమిషనర్ గారికి ఏం మాత్రం చిత్త శుద్ధి ఉన్న తక్షణమే బండి మెట్ట లోని సామూహిక మరుగుదొడ్ల దగ్గరకి వచ్చి పర్యటించాలని అక్కడి పరిస్థితులను చూడాలని తెలుసుకొని ఆ రకంగా సమస్యలను పరిష్కరించాలి వారు డిమాండ్ చేశారు అక్కడ ఉన్న టేక్ కేర్ ను వేరే పనుల నిమిత్తం నగరపాలక సంస్థ అధికారులు కేటాయిస్తున్నారని , బయటిపని చేసి వచ్చి మళ్ళీ మరగు దొడ్ల పని చేయవలసిన దుస్థితి ఉందని వారు వివరించారు అనేకసార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయిన ప్పటికీపరిష్కారం కావడంలేదని వారు విమర్శించారు. కాబట్టి ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మహిళలను సమీకరించి మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మూస మియా,జగదీష్ ,సాయి, వీరేష్, పల్లవి,ఛాయాదేవి, ప్రమీల, మౌనిక గాయత్రిబాయి, మౌనిక బాయి,రమణ బాయి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

- ఏ.పీ.టి.ఎఫ్ రాష్ట్ర కాన్సిలర్ కోరుకొండ విజయ్ కుమార్

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల నిరసన

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఉద్యోగ ,ఉపాధ్యాయుల సమస్యలపై కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించపని ఏ.పీ.టి.ఎఫ్ రాష్ట్ర కాన్సిలర్ కోరుకొండ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. విద్యారంగ ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఏపీ.టి.ఎఫ్ తలపెట్టిన నిరసన వారం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు పొందూరు మండల కేంద్రంలో పాత తాలూకా కేంద్రం తహశీల్దార్ కార్యాలయం ముందు ఏ .పి.టి.ఎఫ్ సంఘ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోరుకొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగులను పూర్తిగా విస్తరించిందని , నేడు అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం పై ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించకుండా ఉద్యోగులను ఆవేదన గురిచేస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న డి. ఏ లను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని , సి.పి.ఎస్ రద్దు చేసి , మోమో నెంబర్ 57 ను తక్షణం అమలు చేయాలన్నారు. 12 వ పి.ఆర్.సి కమీషన్ ను నియమించి , ఐ.ఆర్ ప్రకటించాలన్నారు. ఈ.హెచ్.ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలని ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏ.పి.టి.ఎస్ మండల అధ్యక్షులు మొగదాల రమణా రావు ,జిల్లా కార్యదర్శి మక్క గంగేశ్వరి ,దుంపల శ్రీనివాసరావు ,మాడుగుల రోజా ,గురుగుబెల్లి శ్రీనివాసరావు ,పప్పల రమణమూర్తి ,గుడిస జవహర్ గుప్తా ,దుంప రవికుమార్,దండా వెంకటరావు ,పైడి కృష్ణారావు రమణ మూర్తి ,నిరంజన్, ఉదయ్, గుంట కృష్ణారావు, చౌదరి మల్లేశ్వర రావు, దుంపల రంగా రావు తదితరులు పాల్గొన్నారు.



## మైదుకూరులో ఫైనాన్స్ వేధింపులు తాళలేక యువకుడు రమేష్ 22 వయస్సు ఆత్మహత్య

**మైదుకూరు సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి(ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)**
ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీలో నాలుగు లక్షల 25 వేల రూపాయలు లోన్ తీసుకున్నా రమేష్.మృతుడు వృత్తిరీత్యా బట్టల వ్యాపారం చేస్తుంటాడు.తాకట్టు పెట్టిన ఇల్లు ఎక్కడ తమకు కాకుండా పోతుందా అన్న మనస్థాపనతో పురుగుల మందు తాగి ఆత్మహత్య.రమేష్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు.



# మాజీ మంత్రి బొత్సను మర్యాదపూర్వకంగా కలిసిన

– వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు దుంపల రామారావు , కనిమర్జి రాజేశ్వర రావు , సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు
– నియామకం పట్ల పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నాయకులు
– పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేసిన బొత్స





**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఇటీవల వైఎస్సార్సీపీ అధిష్టానం పలు విభాగాల్లో నియామకాలు చేపట్టింది. ఇందులో భాగంగా పార్టీకి విశేషంగా సేవలు అందించిన వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్షణరావు ) ను, కనమర్జీ రాజేశ్వర రావు ను రాష్ట్ర కార్యదర్శులుగా , గుమ్మడి రాంబాబు ను సంయుక్త కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా తమ తమ నియామకాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సోమవారం నాడు విజయనగరం లో మాజీ మంత్రి , శాసన సభ ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ను దుంపల రామారావు , రాజేశ్వర రావు , రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బొత్స వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ గెలుపే మనందరి ధ్యేయం కావాలన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అధికార పీఠం అదిరోహించేలా చేసే బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ పరిశీలకులు కిల్లి వెంకట సత్యన్నారాయణ,మెంటాడ స్వరూప్ ,ఎచ్చెర్ల మాజీ జెడ్పీటీసీ , సనపల నారాయణ రావు ,పొందూరు మండల మాజీ మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , మాజీ ఎ.ఎం.సి చైర్మెన్ బాడాన సునీల్ ,మాజీ మండల బూత్ కన్వీనర్ బాడాన కృష్ణ , మండల ఉపాధ్యక్షుల తమ్మినేని వాసుదేవ రావు ,బొడ్డేపల్లి సర్పంచ్ బొడ్డేపల్లి రమణ ,కొత్తూరు మాజీ పి. ఏ.సి.ఎస్ చైర్మెన్ చింతాడ సూర్యనారాయణ మెట్టూరు సర్పంచ్ యర్లంగి ధర్మారావు ,బమ్మిడి సర్పంచ్ వమ్మర విల్లి సూర్యనారాయణ , కొత్తూరు మండల వైసీపీ కార్యదర్శి కృష్ణ మోహన్ , బీసీ సెల్ అధ్యక్షులు కిల్లి కుమార స్వామి ,,సీపాన రామారావు, బిర్లంగి రామ్మోహన్ రావు ,బిర్లంగి లోజనాధం, కిల్లి అజయ్ కుమార్, బగాది. దివాకర్ ,కవిటి రామరాజు , సనపల మన్మథ రావు ,టి శంకర్ ,కళింగ డైరెక్టర్ పైడి శ్రీనివాస్ ,వినయ్ ( పకీర్ ) ,పలువురు సర్పంచులు , కౌన్సిలర్లు ,నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో పలువురిని పరామర్శించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణ రాజు





**కాకినాడ జిల్లా,సెప్టెంబర్ 15,( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు, శంఖవరం మండలాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణం రాజు సోమవారం పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో ఏంటిపల్లి జయప్రకాష్ అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అదే గ్రామంలో సిద్ద రామకృష్ణ భార్య ఇటీవల కాలంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే బొల్లు కిత్తయ్య కుమారుడు నూకరాజు ఇటీవల కాలంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంలో మురళి రాజు వెంట నానిపల్లి చంటి,కోలా తాతబాబు, దాడి పుత్రయ్య, నల్ల వెంకటేష్, యాళ్ల ఏసు, రాపా అప్పన్న, దడాల నాగభూషణం, జువ్వల రాజు,అంబటి గణేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అన్నవరం గ్రామంలో మున్నూరి నాయుడు ఇటీవల కాలంలో హార్ట్ స్ట్రోక్ రావడంతో అకాల మరణం చెందినారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.అలాగే గ్రామంలో కంచి రంగా ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి రంగాను పలకరించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మురళీ రాజు భరోసా కల్పించారు. అనంతరం రాయవరపు రమణ తల్లి దేవుళ్ళమ్మ ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్ , వైసీపీ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు, ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు, తాటిపాక కృష్ణ, మాజీ వార్డు మెంబర్ గంపల సత్తిబాబు, పలివెల కొండలరావు, పెద్దింటి లక్ష్మణ్, బలువు బాబీ, కొల్లు గణేష్, కొండే సతీష్, గంపల జయ గంగరాజు, పంచాయతీ వార్డు మెంబర్లు గుల్ల ఆనంద్, బీర ప్రసాద్, కొల్లు శివ, పలివెల ఈశ్వరరావు, నాగార్జున, గంపల శివ, తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ముసుగులో వైసీపీ నాయకులతో కలిసి టీడీపీ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్న ఆనంద గజపతిరాజు..

వైసీపీకి చెందిన సాక్షి మీడియాను అడ్డు పెట్టుకొని అసత్య ప్రచారాలు చేస్తున్న బిజెపి నాయకుడిని అని చెప్పుకునే వైసిపి కోవర్ట్ ఆనంద గజపతిరాజు..
టిడిపి పార్టీకి సంబంధం లేకపోయినా వైసిపి నాయకులతో కలిసి టీడీపీ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్న ఆనంద గజపతిరాజు
తనకు రాసి ఇచ్చిన 40 శాతం వాటాను తనకు ఇవ్వాలని అక్కడకు వెళ్లి ప్రశ్నించిన దళితునిపై దాడి చేసిన వైసీపీ కోవర్ట్ ఆనందగజపతిరాజు
అసలు వాస్తవాలను పక్కనపెట్టి అవాస్తవాలను ప్రచారం చేస్తున్న ఆనంద గజపతిరాజు
అవాస్తవాలు పక్కనపెట్టి అక్కడ జరిగిన వాస్తవ సంఘటన వీడియోలు బయటపెట్టాలని వైసీపీ కోవర్ట్ ఆనంద గజపతిరాజుకు సవాల్ విసిరిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు
దళితులకు అన్యాయం చేస్తే చూస్తూ సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు



**రాయచోటి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని చిత్తూరు రోడ్డులో సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న రాందేవ్ ఆటోమొబైల్ షాప్ లో ఇద్దరు వ్యక్తులు కలిసి ఒకరికి 60% మరొకరికి 40% వాటాలతో షాపును ప్రారంభించడం జరిగింది. ఇందులో 40 శాతం వాటా కలిగిన వ్యక్తి తన ఆర్థిక పరిస్థితుల వల్ల తన వాటాను వేరొకరికి తన మరో భాగస్వామి అయిన వ్యక్తితో కలిసి అక్షరాల 16 లక్షల రూపాయలకు అగ్రిమెంట్ చేసుకుని డబ్బు పూర్తిగా తీసుకొని అతని 40 శాతం వాటాను వేరొకరికి రాసి ఇవ్వడం జరిగింది. వారి ఇద్దరి అంగీకారంతో 40% వాటాను కొనుగోలు చేసిన వ్యక్తి షాపు వద్దకు వెళ్లి నాకు రావలసిన వాటా ఇవ్వవలసిందిగా మరొక వాటాదారుడైన కృష్ణపాల్ సింగ్ తో చర్చిస్తూ ఉండగా ఇంతలో అక్కడికి వచ్చిన బిజెపి నాయకుడిని అని చెప్పుకునే వైసిపి కోవర్ట్ ఆనంద గజపతిరాజు సామరస్యంగా చర్చించుకుంటున్న వారి ఇరువురి మధ్యలో కలుగజేసుకొని 40 శాతం వాటా కొనుగోలు చేసిన వ్యక్తితో అసభ్యంగా ప్రవర్తించి దౌర్జన్యం చేసి అక్కడికి కొంతమంది వైసీపీ కార్యకర్తలను పిలిపించుకొని సామరస్యంగా చర్చిస్తున్న 40% వాటాదారునిపై అందరూ కలిసి మూకుమ్మడిగా దాడి చేసి ఏరాజకీయ పార్టీలకు సంబంధం లేని విషయాన్ని సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని ఎల్లో బ్యాచ్ షాపుపై దాడి చేసి అక్కడ ఉన్న వస్తువులు తీసుకువెళ్లారని బిజెపి ముసుగులో ఉన్న ఒక వైసీపీ కోవర్ట్ అయిన ఆనంద గజపతిరాజు అనే వ్యక్తి వైసిపి తో చేతులు కలిపి సాక్షి మీడియాను అడ్డం పెట్టుకొని టిడిపి పార్టీ పై అసత్య ప్రచారాలు చేస్తూ అక్కడ ఉన్న వాస్తవాలను పూర్తిగా పక్కన పెట్టి తప్పుడు ప్రచారాలు చేయుచున్న పరిస్థితి. ఆ షాపులో 40 శాతం వాటా వ్యక్తి దగ్గర ఆ 40 శాతం వాటాను కొనుగోలు చేసిన ఒక దళితుడు తనకు రాసిచ్చిన వాటా తనకు ఇవ్వమని అక్కడకు వెళితే ఈ బీజేపీ ముసుగులో ఉన్న వైసీపీ కోవర్ట్ ఆనంద గజపతిరాజు అతన్ని కులం పేరుతో దూషిస్తూ ఇక్కడ నీకు వాటా ఇచ్చేది లేదు నీకు దిక్కున్న చోట చెప్పుకో అంటూ వైసీపీ కార్యకర్తలతో దాడి చేయించి తిరిగి అతనిపైనే అసత్య ప్రచారం చేయించడం ఎంతవరకు కరెక్ట్ అని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు మండిపడ్డారు. అక్కడ జరిగిన సంఘటనను పక్కనపెట్టి సాక్షి మీడియాలో అసత్య ప్రచారాలు చేయిస్తూ దళితునిపై దాడి చేసిన వారిని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేకపోయినా రాజకీయ రంగులు పులుముతూ ఒక పేదవాడికి అన్యాయం చేయాలని చూస్తే సహించబోమని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు హెచ్చరించారు. ఈ సంఘటనపై స్పందించిన పెద్దపల్లి శేఖర్ గారు దళితుడికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్యాయం చేయాలని చూస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదని అన్నారు.

## ప్రత్తిపాడు మినర్వా విద్యాసంస్థలో హిందీ దివాస్ మరియు ఇంజనీర్స్ డే




**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు)** ఘనంగా నిర్వహించారు. విద్యార్థి మాట్లాడుతూ హిందీ మన రాష్ట్ర భాష అని, మన భారతదేశం సర్వ మతాల సమ్మేళమని చక్కగా వివరించారు. పిల్లలచే నిర్వహించబడిన సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ ఆకర్షించాయి. హిందీ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మోక్ష గుండం విశ్వేశ్వరయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీ లక్ష్మణ్ కుమార్ గారు, గఫూర్, దేవి , శాలిని, విజయలక్ష్మి, త్రిమూర్తులు, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల స్మశాన వాటిక సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారి ఆదేశాల మేరకు బైరెడ్డిపల్లి మండల ఎమ్మార్వో గారిని కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు



**చిత్తూరు జిల్లా సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి రిపోర్టర్ రాణా ప్రతాప్)** చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం పలమనేరు తాలూకా నెల్లిపట్ల గ్రామపంచాయతీ కి చెందిన మాదిగ వాడలో దళితులు నివసిస్తున్నారు మొత్తం 150 కుటుంబాలు ఉన్నారు గత రెండు నెలల క్రితం స్మశానం సమస్తుందని బైరెడ్డిపల్లి ఎమ్మార్వో గారిని కలవడం జరిగినది. ఎమ్మార్వో గారు స్మశానాన్ని సర్వే చేయించినారు. ఏపీ ఎంఆర్పిఎస్ ఉద్యమ నాయకులు మరియు మాదిగవాడ గ్రామస్తులు కోరగా సర్వే చేయించినారు... ఇంతవరకు స్పందన లేనందువల్ల ఈరోజు అనగా 15.09.2025. బైరెడ్డిపల్లి ఎమ్మార్వో గారిని ఏపీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు మరియు గ్రామస్తులు కలవడం జరిగినది.ఎమ్మార్వో గారు మీ మాదిగవాడ స్మశానానికి బౌండరీ వేసేస్తామని సకాలంలో సదుపాయం కల్పిస్తామని తెలియజేశారు.


## టాప్ గ్రేడ్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 8 రూపాయలుగా నిర్ణయం

సెకండ్ గ్రేట్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 7 రూపాయలుగా నిర్ణయం
జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




**రైల్వే కోడూరు,సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** సెప్టెంబర్ 16వ తారీఖున టాప్ గ్రేడ్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 08 రూపాయలుగా నిర్ణయించబడిందని సెకండ్ గ్రేట్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 07 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా ట్రేడర్లు తక్కువ ధరకు అమ్మితే వారిపై ఫిర్యాదు చేసేందుకు కంట్రోల్ రూమ్ను (9573990331, 9030315951) సంప్రదించవచ్చని రైతులకు సూచించారు.

## మున్సిపాలిటీ కమిషనర్ ను సన్మానించిన ఆర్యవైశ్యులు



**గోపవరం సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు అమ్మవారి శాల వీధి పోరుమామిళ్ల రోడ్డు లో ఉన్న ఆర్యవైశ్యులు ఈరోజు బద్వేల్ మున్సిపాలిటీ కమిషనర్ నరసింహారెడ్డి గారిని ఆయన కార్యాలయంలో శాలువ పూలమాలలతో సన్మానించడం జరిగిందిబద్వేల్ పట్టణం పోరుమామిళ్ల రోడ్డులోని పోలీస్ స్టేషన్ నుంచి కాల్వకట్ట వీధి లోని ఆంజనేయస్వామి గుడి దగ్గర వరకు వీధిలైట్లు వెయ్యమని మున్సిపల్ కమిషనర్ ను అడుగగా వారు వెంటనే స్పందించి లైట్లు బిగించడం జరిగింది కావున అందుకు గానుపోరుమామిళ్లరోడ్డుఉండేఆర్యవైశ్యులందరూ కమిషనర్ గారిని ఒక చిన్న చిరు సన్మానం చేయడమైనది. ఆయన సన్మానించి నందుకు ఆనందంగా ఉంది. అని అన్నారు ఇలాంటి కమిషనర్ ప్రతి మున్సిపాలిటీలో ఉంటే పట్టణ అభివృద్ధికి కి ఎలాంటి లోటు ఉండదు అని వారు చెప్పుకొచ్చారు. అలాగే కమిషనర్ గారు మాట్లాడుతూ మీరు చేసిన ఈ సన్మానంతో నాకు మరింత బాధ్యత పెరిగింది. ప్రతి ఒక వీధిని పరిశీలించి వీధిలైట్లు మురికి కాలువలు చెత్త తీయడం అలాగే రోడ్డు శుభ్రం చేయడం శానిటేషన్ చేయడం ఇలా ప్రతి సమస్యను నా ముందుకు తీసుకొస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని ఆయన చెప్పారు

# అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారు



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాష్ట్ర ప్రభుత్వ సాధారణ బదిలీలలో భాగంగా, ఇంతకు ముందు అన్నమయ్య జిల్లా ఎస్పీగా ఉన్న శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ గారు కృష్ణా జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహించిన శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారు అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా నేడు బాధ్యతలు స్వీకరించారు బాధ్యతలు స్వీకరించే సందర్భంగాఏఆర్ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. మీడియా సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ.. ”అన్నమయ్య జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను” అన్నారు.ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి గారు, డిజిపి గారు, కర్నూల్ రేంజ్ డీఐజీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రధాన ప్రాధాన్యతలు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు. మహిళలు, పిల్లలపై నేరాల నివారణకు ప్రత్యేక దృష్టి. మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి.జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారిస్తాం.చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై గట్టి నిఘా ఏర్పాటు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను చట్టపరంగా వేగంగా పరిష్కరిస్తాం. పెరుగుతున్న సైబర్ నేరాల నివారణకు గట్టి చర్యలు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు. మాదకద్రవ్యాల నివారణ విషయంలో రాజీ లేని పోరాటం చేస్తాం. డిజిటల్ అరెస్టులు, ఆధార్, క్రెడిట్ కార్డ్ మోసాలపై పెద్ద ఎత్తున ప్రచారం. కళాశాలలు, పాఠశాలల్లో శక్తి టీమ్స్, మహిళా పోలీసులు, మీడియా సహకారంతో సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై అవగాహన.ప్రజలు మీడియా సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం. పోలీసు అధికారులకు సూచనలు జిల్లా పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం.నేర నియంత్రణలో గట్టి చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం. ప్రజల నమ్మకం పొందేలా ప్రజా–పోలీసు స్నేహ సంబంధాలు పెంపు. ఎస్పీ గారి ప్రత్యేక సందేశం.ప్రజలందరూ భయరహితంగా జీవించేలా చూడటం పోలీసు శాఖ ధ్యేయం.సైబర్ నేరాలను అరికట్టేందుకు ఆధునిక సాంకేతికత వినియోగం.మహిళా భద్రతకు ప్రాధాన్యత ‘శక్తి టీమ్స్’ బలోపేతం.పోలీసు సిబ్బంది సంక్షేమం, శిక్షణ, వృత్తి అభివృద్ధికి కృషి.“ప్రజల భాగస్వామ్యంతోనే నేర రహిత సమాజం సాధ్యం” అని ఎస్పీ గారు స్పష్టం.ఎస్పీ గారి నేపథ్యం ఇలా ఉంది..2020 బ్యాచ్ లో ఐపీఎస్ కు ఎంపికయ్యారు. 2021లో ఐఏఎస్ కు ఎంపికయ్యారు. వీరి తల్లి పార్వతి (గృహిణి) తండ్రి కె. వెంకటరమణ గారు అడిషనల్ ఎస్పీ గా శ్రీకాకుళం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఐఏఎస్ గా ఎంపికైనప్పటికీ తన తండ్రిని స్ఫూర్తిగా తీసుకొని ఐపీఎస్ గా కొనసాగుతున్నారు. నేడు అన్నమయ్య జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించారు. స్వాగతం – సుస్వాగతంజిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ యం. వెంకటాద్రి గారు, రాజంపేట ఏఎస్పీ శ్రీ. మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ గారు, మదనపల్లి డిఎస్పీ ఎస్.మహేంద్ర గారు, రాయచోటి డిఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్ గారు, ఏఆర్ డిఎస్పీ యం. శ్రీనివాసులు గారు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది కొత్త ఎస్పీ గారిని కలిసి మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అన్నమయ్య పోలీస్

# పోలీసుల లాఠీచార్జిలో గాయపడ్డ కార్యకర్తలని పరామర్శించిన మాజీ మంత్రి నల్లపరెడ్డి.



**సెప్టెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఇటీవల మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గారి ఇంటి పై వేమిరెడ్డి దంపతుల ముఖ్య అనుచరులు తెలుగుదేశం పార్టీ గూండాలు దాడి చేసిన నేపథ్యంలో వైవైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి జూలై 3 మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గారిని వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు నెల్లూరు లోని వారి నివాసానికి విచ్చేసిన సందర్భంగా వైసీపీ నాయకుల పై, కార్యకర్తలు పై పోలీసులు లాఠీలతో విచక్షణ రహితంగా కొట్టడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు ఈ నేపథ్యంలో నేడు ఇందుకూరుపేట మండలం లోని మైపాడు, నాగరాజుతోపు గ్రామాల్లో పోలీసుల లాఠీచార్జిలో గాయపడ్డ కార్యకర్తలను పరామర్శించి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలు అందంగా ఉంటుంది అని వారికి ధైర్యం చెప్పిన మాజీ మంత్రివర్యులు వైసీపీ రాష్ట్ర సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జొన్నవాడ దేవస్థానం ఛైర్మన్ మవులూరు శ్రీనివాసులురెడ్డి గారు, ఛైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ గారు, వైసీపీ రైతు విభాగం అధికార ప్రతినిధి బట్టేపాటి నరేంద్ర రెడ్డి గారు, మైపాడు సర్పంచ్ సంఘం వెంకయ్య గారు, కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు బిరదవోలు రూప్ కుమార్ రెడ్డి గారు మరియు స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత





జి.కొండూరు మండలంలో 11 మందికి 6,18,045 రూపాయల మంజూరు!
జోగి రమేష్ మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు!
ఏదో ఒకటి వాగటం అతని నైజం!
జోగి రమేష్ నోరు మున్సిపాలిటీ డ్రైనేజీ లాంటిందని.... ఎమ్మెల్యే వసంత!

**జి.కొండూరు:(సెప్టెంబర్ 15,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి కొండూరు గ్రామంలో కమ్యూనిటీ హాల్ నందు సోమవారం మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. జి కొండూరు మండలంలో 11 మందికి 6,18,045 రూపాయల తాజాగా మంజూరు అయ్యాయని వసంత వెల్లడించారు.ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ, జోగి రమేష్ నోరు మున్సిపాలిటీ డ్రైనేజీ లాంటిందని, అతని విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే ఇబ్రహీంపట్నంలో అసలు బూడిద సమస్యను పట్టించుకోకుండా తనపై దుమ్మెత్తి పోయడమే జోగి రమేష్ ఎజెండాగా మారిందని,గతంలో జోగి రాష్ట్రంలోని పలువురు ప్రముఖుల గురించి ఎలా మాట్లాడాడో అందరికీ తెలుసన్నారు. అలాగే ఏనుగులు పోయే దారిలో....కుక్కలు మొరుగుతూ వుంటాయని,జోగి వ్యాఖ్యలు గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. జోగికి హుందాగా, పద్ధతిగా సంస్కారవంతంగా మాట్లాడటం చేతకాదని ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే ప్రతిరోజూ కుక్కలను తరమటం అనవసరమని ,వాటి పిచ్చి పరాకాష్టకు చేరిన తరువాత ప్రజలే పిచ్చికుక్కలను మట్టు పెడతారన్నారు. జోగి రమేష్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, ఇతను పెడన నుంచి ఒక పోటీ చేసి, రెండోసారి పోటీ చేయలేదని, మూడో సారి పోటీ చేసి నాల్గవ సారి పోటీ చేయలేదన్నారు. తను రెండు పర్యాయాలు మైలవరం నియోజకవర్గం నుంచి వరుసగా పోటీ చేసి గెలిచానన్నారు.గత ఎన్నికల్లో జోగి రమేష్ జిల్లాలోనే భారీ మెజార్టీతో ఓడిపోతే, తను మైలవరంలో జిల్లాలోనే అత్యంత మెజారిటీతో గెలుపొందినట్లు ఎమ్మెల్యే వసంత వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత దూషణలు పెరిగి, విలువలు దిగజారిపోయిన తర్వాత ఎన్ని మాట్లాడుకున్నా ప్రయోజనం లేదన్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను పోషించే అర్హతలు జోగికి లేవన్నారు.వైసీపీలో మంత్రిగా ఉండి సొంత సామాజిక వర్గానికి పోస్టులు అమ్ముకుని సొమ్ము కూడ పెట్టుకున్న వ్యక్తి జోగి రమేష్ అన్నారు.అవినీతికి అడ్డా జోగి రమేష్ అని ,పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగిన చందంగా జోగి పరిస్థితి ఉందన్నారు. జోగి రమేష్ చరిత్ర అందరికీ తెలుసని,పబ్లిసిటీ కోసమే ఏదో ఒకటి వాగుతూ వుంటాడన్నారు. అలాగే తనను నందిగామ నుంచి ఇక్కడకు వచ్చి పోటీ చేశానని ప్రస్తావించే జోగి మరి ఇక్కడ నుంచి పెడన వెళ్లి ఎలా పోటీ చేశాడని ఎమ్మెల్యే వసంతం ప్రశ్నించారు.అలాగే స్థానికత గురించి మాట్లాడే నైతిక హక్కు జోగికి లేదన్నారు. వాస్తవానికి వారి కుటుంబం జగ్గయ్యపేట నుంచి వచ్చి ఇక్కడ స్థిర పడిందన్నారు.ఒక వేలు ఎదుటి వారిపై చూపిస్తే, నాలుగేళ్లు జోగి వైపుకు చూపుతాయనే విషయాన్ని జోగి గమనించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడ నుంచైనా పోటీ చేస్తారని, ప్రజల మద్దతు ఉంటే ఎవరు, ఎక్కడైనా సరే గెలుస్తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. విలువలు, వ్యక్తిత్వం లేని వారి గురించి మాట్లాడటం సమయం వృధా అన్నారు. జోగి రమేష్ విమర్శలకు మన కూటమి నాయకులందరూ చెప్పాల్సిన సమాధానం, బుద్ధి చెప్పారని, అయినప్పటికీ అతని జీవితం, బ్రతుకు, జన్మ సిగ్గులేనిదని, ఎమ్మెల్యే వసంత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.


## మద్దిరేవులలో వీధి లైట్లు పునరుద్ధరణ



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లి, జిఎంఆర్ కాలనీ, మార్లవాండ్లపల్లి, సోమల వాండ్లపల్లి, అప్పల రాజు గారి పల్లి, నెహ్రూ నగర్,రెడ్డివారిపల్లి, సింగరాజు గారిపల్లి, బిల్డింగ్ మాదిగ పల్లి, మాలపల్లి, ఎగువ మాదిగ పల్లి, దిగువ హరిజనవాడ ,కొత్త హరిజనవాడలలో ఈరోజు వీధిలైట్లను రిపేరు పనులు, కొత్త. లైట్లు వేయడం జరిగింది. గ్రామంలో వీధి లైట్లు ను సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, సెక్రటరీ రజనీష్ రెడ్డి దగ్గరుండి వేయించడం జరిగింది కాలిపోయిన లైట్లు వెలగడం, కొత్త లైట్లు అన్ని బిగించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## “పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేయరాదు”

జిల్లా ఎస్పీ



**రాయచోటి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈరోజు (సోమవారం) “ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)” కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,గారు. నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా విని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించారు,కుటుంబ కలహాలు.సైబర్ మోసాలు.భూ–ఆస్థి వివాదాలు. నకిలీ పత్రాలు. అధిక వడ్డీలు. ఆన్‌లైన్ మోసాలు. ప్రేమపేరుతో మోసాలు. మరియు ఇతర సమస్యలపై ఎస్పీ గారు స్వయంగా విచారణ జరిపారు.ఎస్పీ గారు ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, చట్టపరిదిలో “తక్షణ న్యాయం అందించాలి ఆలస్యం చేయరాదు” అని ఆదేశించారు. చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే, వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలి అని స్పష్టం చేశారు.

## నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీ వద్ద ఆగిపోయిన పెన్నా

**నది రివిట్మెంట్ పనులను తిరిగి ప్రారంభించాలని కోరుతూ సిపిఎం పార్టీ భగత్ సింగ్ కాలనీ శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా జన వనరుల డిప్యూటీ సూపర్డెంట్ గిరి గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది**



**సెప్టెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జి నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి పెన్నా నది రివిట్మెంట్ పనులు ఆపేసారని, రివిట్మెంట్ కోసం లోడిన గుంటల వలన పెన్నా నదిలో వదిలిన నీరు ఆ గుంతలో చేరి ప్రమాదాలకు నిలయంగా మారాయి గతంలో రెవిట్మెంట్ కోసం తవ్విన గుంతలో ప్రమాదవశాత్తు ఇద్దరు మహిళలు పడి చనిపోయారని వారు గుర్తు చేశారు అసలే వర్షాకాలం సీజన్ కావడం వర్షాలు పడి సోమశిల నుండి నీళ్లు వదిలితే ఆ ప్రాంతం అంతా కూడా నీటి ప్రవాహంతో కోతకి గురై అనేక ఇళ్ళు కూలిపోయే ప్రమాదం ఉన్నది కావున అధికారులు తక్షణమే స్పందించి ఆగిపోయిన పెన్నా నది రివిట్మెంటు పనులను ప్రారంభించి రెవిట్మెంటును త్వరిత గతిన పూర్తి చేసి ప్రమాదం నుండి భగత్ సింగ్ కాలనీ ప్రజలను కాపాడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్ షేక్ జాఫర్ పి రామకృష్ణ భగత్ సింగ్ కాలనీ నాయకులు షేక్ మస్తాన్ షేక్ మాబా అక్కయ్య గారి సుబ్బమ్మ సులోచన వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన అజిత వాజెండ్ల.



**సెప్టెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నాకు నెల్లూరు జిల్లా ఎస్పీ గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి కి గారికి కీ కృతజ్ఞతలు... జిల్లా లో లా అండ్ ఆర్డర్ ఎన్ఫోర్స్ మెంట్ చేయడం నా టాప్ ప్రయారిటీ రౌడీ ఎలిమెంట్స్ లేకుండా, మహిళల భద్రత సున్నిత అంశాలు పై దృష్టి సారిస్తా, యువత డ్రగ్స్ బారిన పడకుండా దృష్టి సారిస్తా, ఈగల్ టీం సహాయం తో డ్రగ్స్ రహిత జిల్లా గా మారుస్తా, సైబర్ నేరాలు అరికట్టేందుకు సిబ్బందితో ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం. ముఖ్యంగా పోలీసు శాఖలో సిబ్బందికి వెల్ఫేర్ ఉండేలా చూసుకుంటా. ప్రజలకు అందుబాటులో ఉంటాను,నిత్యం ఎప్పుడైనా సమస్యలపై ప్రజలు తనకు కాల్ చేయవచ్చు. ప్రజలకు సమాజం లో పోలీసింగ్ పై గౌరవం పెరిగేలా చేస్తాం.

# నెల్లూరు లీలా శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్యే వసంత





**జి.కొండూరు:(సెప్టెంబర్ 15,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాదు సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు శ్రీనివాసరావును పరామర్శించారు. జి.కొండూరు మండలం కందులపాడు శివారు చేగిరెడ్డిపాడు గ్రామానికి చెందిన ప్రముఖులు, టీడీపీ నాయకులు నెల్లూరు లీలా శ్రీనివాసరావు తండ్రి, మాజీ సర్పంచి, సొసైటీ మాజీ అధ్యక్షులు నెల్లూరు వెంకటేశ్వరరావు (92) ఈ నెల 9న తుదిశ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చేగిరెడ్డిపాడులోని వారి నివాసానికి సోమవారం విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నెల్లూరు వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వలస గిరిజనులకు వసతులు కల్పించాలి

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 15** :విలీన మండలమైన కుక్కునూరు ఏజెన్సీ ప్రాంతంలోని వలస గిరిజనులకు మెరుగైన వసతులు కల్పించాలని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో వలస గిరిజనులు సోమవారం కుక్కునూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పొట్టకూటి కోసం సొంత రాష్ట్రం నుంచి వలస వచ్చిన గిరిజనులను ఇక్కడి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు.20 ఏళ్ల నుంచి ఇక్కడే ఉంటున్నా వారికి కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడంలో పాలకులు, అధికారులు పట్టించు కోకుండా జాప్యమెందుకు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కులధ్రువీకరణ లేకపోవడంతో అర్హులైన వలస గిరిజనలు ఉద్యోగాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు.వలస గిరిజన గ్రామాల్లో రహదారుల సౌకర్యం లేక గర్భిణీలు ప్రసవం కోసం పడరాని పాట్లు పడుతున్నారని తెలిపారు. ఇంకా నేటికి డోలీలతోనే గర్భిణీలను ఆసుపత్రికి తరలించడం వంటివి సంఘటనల పట్ల ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరారు. వలస గిరిజనుల గ్రామాలకు రహదారులు,మెరుగైన వైద్యం, విద్య అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సోడే. నాగేష్, రమేష్, మారయ్య ,శ్రీను,మడకం . భీమయ్య, సోడే. ఇరమయ్య, మడకం. ఇరుమ, మడకం.కోసయ్య, సోనా. దూలయ్య తదితరులు పాల్గొన్నారు.




# టమోటా బొప్పాయి పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు న్యాయం చేయండి





జిల్లా రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**రాయచోటి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లాలో రైతులు సాగుచేసిన టమోటా,బొప్పాయి పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతన్నలు కన్నీరు పెడుతున్నారని ప్రభుత్వం టమోటా బొప్పాయి పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్,కిసాన్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ సింగం రామకృష్ణారెడ్డిలు డిమాండ్ చేశారు.సోమవారం వారు టమోటా, బొప్పాయి పంటలకు గిట్టుబాటు ధరకు కల్పించాలంటూ జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావుకు ఫిర్యాదు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా టమోటా బొప్పాయి పంటలు సాగు చేసి రైతులు గిట్టుబాటు ధరలు లేక ప్రస్తుతం తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. టమోటాకు గిట్టుబాటు ధర లేక రైతులు కన్నీరు మున్నీరవు తున్నారన్నారు .మార్కెట్లలో దళారీ వ్యవస్థ కారణంగా రైతులు మోసపోతూ, వారి కష్టార్జితమైన పంటకు సరైన ధర లభించడం లేదన్నారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని,రైతుల కన్నీరు తుడవాల్సిన బాధ్యతను విస్మరిస్తోందని వారు విమర్శించారు. బొప్పాయి పంట బాగు చేసిన రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు.పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక,కనీసం కూలీలకు,రవాణా ఖర్చులు కూడా ఆదాయం రాని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.రైతులు తాము కష్టపడి పండించిన బొప్పాయి పండ్లను మార్కెట్‌కి తీసుకెళ్లినా అమ్ముడుపోక, రోడ్లమీద పడేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మామిడి రైతుల పరిస్థితి కూడా ఇటీవలే చేదు అనుభవాన్ని మిగిల్చిందన్నారు .ప్రభుత్వం తోతాపూరి మామిడి రకానికి 4 రూపాయలు సబ్సిడీ ఇస్తామని చెప్పినా,ఇప్పటికీ వరకు రైతులకు అందలేదని ఆరోపించారు. పైగా మామిడి పంటకు ఇన్సూరెన్స్ పేరుతో రైతుల దగ్గర డబ్బులు కట్టించుకున్నప్పటికి ఎటువంటి లాభం కలగలేదన్నారు.ఈ కారణంగా కొంతమంది రైతులు ఆత్మహత్యలకు కూడా పాల్పడిన విషాదకర సంఘటనలు జిల్లాలో చోటు చేసుకున్నాయన్నారు .రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల ఆత్మహత్యల వరకు వెళ్ళే పరిస్థితి తలెత్తుతోందన్నారు. అయినా ప్రభుత్వం మొద్దు నిద్రలోనే ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని,రైతుల సమస్యలను గమనించి, టమోటా,బొప్పాయి పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ దుగ్గనపల్లి సురేందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రాయచోటి చెన్నకృష్ణ,గిరిబాబు,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ వర్షాలు కురిసే నాటికి గండ్లు అన్నీ పూడ్చివేశాం

ఎమ్మెల్యే వసంత!

**జి.కొండూరు:(సెప్టెంబర్ 15,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**గత ఏడాది అకాల వర్షాలు కారణంగా మన మైలవరం నియోజకవర్గంలో పడిన 147 గండ్లను మళ్లీ వర్షాలు కురిసే నాటికి వ్యవసాయ సీజన్ లోపు అన్నింటినీ పూడ్చివేసినట్లు ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు. జి.కొండూరులో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ,గండ్లను సకాలంలో పూడ్చివేసిన కారణంగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు చెరువులన్నీ సాగునీటితో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాలు కూడా చివరి ఆయకట్టు వరకు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో అన్ని చెరువులను నూరు శాతం నింపినట్లు పేర్కొన్నారు. మైలవరం నియోజవర్గంలో రైతులకు ఎరువులు కొరత లేకుండా అటు మార్కెటింగ్ శాఖ అధికారులు, ఇటు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ లతో సమన్వయం చేసుకుంటూ నిర్దిష్ట కాల వ్యవధిలో తగు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి కూడా ఇప్పటివరకు 1100 మందికి పైగా దాదాపు రూ.9 కోట్లు మంజూరు చేయించినట్లు స్పష్టం చేశారు. మైలవరం నుంచి నూజివీడు రహదారి అభివృద్ధికి రూ.6 కోట్లతో టెండర్లు ఖరారు అయ్యాయని వర్షాలు తగ్గుముఖం పట్టగానే రహదారి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మరిన్ని రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించినట్లు వెల్లడించారు.



## నెల్లూరు జిల్లా పోలీసు శాఖలో నారీ"మణు"లు




సెప్టెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (**ప్రజా జ్యోతి** ) జిల్లా ఎస్పీ గా అజిత వాజెండ్ల,గా సౌజన్య,నెల్లూరు నగర గా సింధు ప్రియ ముఖ్యంగా రాజకీయ నాయకులు వత్తిళ్ల ను ఎలా ఎదుర్కొంటారు,లా అండ్ ఆర్డర్ ను ఎలా అమలు పరుస్తారు,ముఖ్యంగా నేరాలకు నిలయంగా మారిన,హత్యలకు రాజధాని లా వెలుగొందుతున్న,రౌడీ షీటర్లు కు స్వర్గ ధామంగా,గంజాయి బ్యాచ్ లకు,పోకిరీల కు ఓ గోవాలా మారిపోయిన నెల్లూరు లోని సమస్యలు జిల్లా ఎస్పీ అజితా ఎలా అధిగమిస్తారో చూడాలి అత్యంత సవాళ్ళు తో కూడుకున్న పోలీస్ శాఖ లో మహిళా"మణు"లు అత్యుత్తంగా రాణించాలని తమ మార్క్ చూపించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు

## ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను రెవెన్యూవల్ చేయాలని దళిత,ప్రజా సంఘాలు ర్యాలీ




**గుంతకల్లు ప్రతినిధి సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) ప్రతినిధి:** రూరల్ డెవలప్మెంట్ (ఆర్డిటి) సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను రెవెన్యూవల్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ డిమాండ్ చేస్తూ ఉమ్మ డి అనంతపురం జిల్లాలోని వివిధ పట్టణాలు గ్రామాలు మండలాల నుండి భారీ ఎత్తున వేలాదిమంది ఆర్ డి టి సంస్థ కుటుంబ సభ్యులు మరియు వివిధ ప్రజా సంఘా ల నాయకులు,దళిత సంఘా ల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున అనంతపురం టవర్ క్లాక్ నుండి కలెక్టర్ కార్యాల యం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత వారంలో ఆంధ్రప్రదేశ్ ఎంపీల బృందానికి ఎఫ్ సి ఆర్ ఏ రెవెన్యూవల్ చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా హామీ ఇవ్వడం జరిగినది. ఆ హామీ మేరకు రెన్యువల్ చేయాలని తక్షణమే ఆర్డిటి నీ కాపాడాలని ఆర్డిటి సంస్థ మీద ఆధారపడిన వేల మంది విద్యార్థులు చదువులు ఆటం కం కలగకుండా మరియు హాస్పిటల్స్ సేవలు నిరుపేద లకు అందేలాగా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వానికి విజ్ఞాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు బిసిఆర్ దాస్,ప్రజా సంఘాల నాయకులు సాకే హరి,ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అమర్నా థ్ మాదిగ,జిల్లా నాయకులు కసాపురం వెంకటేష్,బాణాసి శీన, పాల్గొన్నారు.

## అంకేం ఇందిరా ప్రియదర్శినిని సత్కరించిన కూటమి నాయకులు



**జి.కొండూరు:(సెప్టెంబర్ 15,ప్రజా జ్యోతి రిపోర్టర్** బి.నాగేశ్వరరావు):మైలవరం నియోజవర్గం జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు అంకం సురేష్ సతీమణి తెలుగుదేశం పార్టీ నాయకురాలు విజయవాడ పార్లమెంటు తెలుగు మహిళ కార్యదర్శి అంకం ఇందిరా ప్రియదర్శినిని సున్నంపాడు గ్రామానికి చెందిన కూటమి నాయకులు సోమవారం సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వివిధ కార్పొరేషన్ కమీటి లలో మైలవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో ఇరిగేషన్ డెవెలప్మెంటల్ కార్పొరేషన్ కి సంబంధించి విజయవాడ పార్లమెంటు తెలుగు మహిళ కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా జి.కొండూరు మండల కేంద్రంలో వారి నివాసం నందు,జనసేన సీనియర్ నాయకులు యర్రబోలు నాగేశ్వరావు,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యమ ప్రసాద్ , చీళ్ళ రమేష్ ,ముత్యాల సాంబశివరావు, మరెళ్ల నాగేశ్వరావు,చాట్ల రోశయ్య, కంబంపాటి వెంకటేశ్వరావు,యర్రబోలు వెంకటేశ్వరావు,యర్రబోలు చిన్న,చట్టు నాగరాజు, మరియు కూటమి నాయకులు ఇందిరా ప్రియదర్శినిని శాలువాతో సత్కరించి,అభినందించారు.ఈ కార్యక్రమంలో కూడా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ రాఘవ్ చద్దా ఈరోజు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, శ్రీవారి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రాఘవ్ చద్దా మాట్లాడుతూ, శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి




కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో గ్రామస్తులు యొక్క ఆయురా రోగ్యాలు కోరి భక్తి కార్యక్రమాలను గ్రామస్తులు చాలా ఆనందంగా జరుపుకున్నారు. అందులో భాగంగా గ్రామ యువ నాయకుడు అలాగే శ్రీకృష్ణుడు విగ్రహ వ్యవస్థాపకుడైన దాడి చిన్నబుజ్జి తన సహచరుగనంతో జగపతినగరం గ్రామంలో ఉన్న సోమరాజుపేట రామాలయం వద్దకు చేరుకొని కొద్దిపాటి ఆలస్యం అయినప్పటికీ శ్రీకృష్ణుని జన్మాష్టమి పూజా కార్యక్రమాలను చాలా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న బుజ్జి మాట్లాడుతూ కృష్ణాష్టమిని కొన్ని మాసాలు ముందుగా చాలా చోట్ల జరుపుకున్నప్పటికీ తమ గ్రామంలో మాత్రం శ్రీకృష్ణుని యొక్క జన్మాష్టమిని పురాణాల ప్రకారం ఈ విధంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని చినబుజ్జి అన్నారు. అలాగే శ్రీరాముని యొక్క నవమి వేడుకలను కూడా పై విదంగానే నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సోమరాజపేట రామాలయం పెద్దలు మళ్ల సుబ్బారావు, దొడ్డి సూరిబాబు, బొడ్డేటి సత్తిబాబు, బొడ్డేటి రమణ, శిలపరశెట్టి రమణ, బొడ్డేటి మణి, బోదుపు శ్రీను, పంతులు అంజిబాబు, యల్లపు రమణ, సలగల చక్రధర్, అదేవిధంగా కమిటీ సభ్యులు దాడి చిన్న బుజ్జి అభిమానులు పాల్గొన్నారు.

# గుంతకల్లు లో పుట్టుగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపీలు

గాల్లో కలిసిపోతున్న పేదల ప్రాణాలు

అధికారుల నిర్లక్ష్యంతో హరి అంటున్న పేదల ప్రాణాలు

**గుంతకల్లు సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** ఆర్ఎంపీ వ్యవస్థ పట్టణాలలో పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి. ఈ వ్యవస్థకు స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్నటు వంటి ఆర్ఎంపీ లకు అధ్యక్షు డు జాఫర్ అనే వ్యక్తి నిర్వాహంలోని ఏదేచ్ఛగా ఆర్ఎంపీలు ఇష్టరాజ్యంగా వైద్యం అందిస్తూ పేదల రోగాలు కేరాఫ్ అడ్రస్ మారారు. డి ఎం అండ్ హెచ్ ఓ, డ్రగ్ ఇన్స్పెక్టర్, స్టేట్ ఆర్.ఎం.పి యూనియన్లకు, అనేకమందికి డబ్బులు ఇవ్వా లంటూ ఆర్ఎంపిల ద్వారా వేల రూపాయలు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతు న్నారని పలువురు ఆర్ఎంపి డాక్టర్లు ఆరోపిస్తున్నారు. ఆర్ఎంపి యూనియన్ అధ్యక్షుడికి ఎలాంటి విద్యార్హ త లేకపోయినా స్టెతస్కోప్, బీపీ మిషన్ వాడడంతో పాటు అతని అసిస్టెంట్ తో చిన్న పిల్లలు నుండి వృద్ధుల వరకు సెలైన్ బాటిల్ ఎక్కిస్తున్నారు. నన్ను ఎవరు ఏం చేసుకోలేరు అనే ధీమాతో ఎవరిస్తున్నాడు ఆర్ఎంపీలకు డీఎంహెచ్వో గారు ప్రథమ చికిత్స తప్ప ఎలాం టివి చేయకూడదని చెప్పినప్పటికీ నాకు రాజకీయ పలకబడి ఉందంటూ ఆర్ఎం పీలు ఎటువంటి కేసులలో ఇరుక్కున్న విడిపించే సత్తా నాకు ఉందంటూ వారందరితో వసూళ్లకు పాల్పడుతు ఇలా పేద, మధ్యతరగతి ప్రజలుకు ఎంబిబిఎస్ డాక్టర్లు అందు బాటులో లేకపోవడం వలన, వారిని ఆశ్రయించిన వారికి గంటలకు కొద్దిగా వేచి చూడడం, కన్సల్టింగ్ ఫీజు 200 పైగా ఉండడం వలన సాధార ణ జ్వరం ఉన్న నానా పరీక్షలు జరిపి వేల రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ కారణంగా అర్హత లేకపో యినా పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్ఎంపీ డాక్టర్లను ఆశ్రయిస్తున్నారు .ఏ మాత్రం అర్హత లేకపోయినా సిలైన్ బాటిల్ ఎక్కించడం,ఫ్లూయిడ్ పెట్టించడం రోగులకు స్టెరాయి డ్ ఇంజక్షన్ లు ఇవ్వడం,హై యాంటీబయాటిక్ వాడించడం అలవాటుగా మారిపోయింది. అవసరంలేని యాంటీబయా టిక్ పై ఈ డాక్టర్లకు కంపెనీలు ఇచ్చే కమిషన్ కంటే మహాబత్ ఎక్కువే! ఆర్ఎంపీలు పేద ప్రజల నుండి వసూలు చేసే ధరలు ఇంజక్షన్ పేరుతో 300, సెలైన్ బాటిల్ పేరుతో 450 రూపాయలు రోగుల నుండి వసూలు చేస్తున్నారు. ఈ కారణంగా కొన్ని నెలల క్రితం వైటి చెరువు గ్రామంలో



ఆర్ఎంపీ డాక్టర్ చేసిన నిర్వాకంతో ఒకరు మృతి చెందారు. పట్టణంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్నటు వంటి ఒక హాస్పిటల్లో ఫ్లూయి డ్స్ ఎక్కించడం వల్ల ఆమె తలకెక్కి మృతి చెందిన సంఘటన పాఠకులకు విధిత మే. ఆర్ఎంపీలు,పి ఏం పి ల సర్టిఫికెట్లు తీసుకొని ఏకంగా సొంత మెడికల్ షాప్లను నిర్వహిస్తున్నారు. అంతేకాదు ప్రసువాలు చేస్తూ అది వికటిం చిన తర్వాత వారికి అనుకూల మైన ఏం బి బి ఎస్ డాక్టర్లవద్దకు పంపడంతో ఆయా రోగుల స్థితి లాస్ట్ స్టేజ్ ఉన్న కారణంగా ఆ డాక్టర్లు బాధితుల నుండి వేల రూపాయలు వసూలు చేసి కర్నూలు, అనంతపురం ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. ఈ నిర్వాకంతో ఎంతో మంది చనిపోయిన సంఘటనలు ఉన్న అవి వెలుగు చూడలేదు. గుత్తి, గుంతకల్లు, విడపనకల్లు, వజ్రకరూరు తదితర మండలా



ల నుండి రోగులు గుంతకల్లు కు వస్తున్నారు. ఆర్ఎంపీల చేయి దాటిన తర్వాత మాత్రమే అర్హత గల డాక్టర్ దగ్గరికి వస్తున్నారు. అక్కడ కూడా లాస్ట్ డేస్ లో ఉన్న పరిస్థితుల్లో వారి దగ్గర నుండి డబ్బులు లాగడానికి ప్రయత్ని స్తూన్నే తప్ప రోగ పీడతల పట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదు. ఎంబిబిఎస్ డాక్టర్లు వీరి దగ్గర చూపించుకోవడానికి సాధారణ జరం వచ్చినప్పటికీ నానా రకాల టెస్టులు నిర్వహిం చి 3000 నుండి 5000 వరకు వసూలు చేస్తున్నారు. చిన్న పిల్లల డాక్టర్లు ప్రాణాలు పోగొట్టుకున్నట్టు కున్న సందర్భాల్లో స్థానిక నాయకులు కలగజేసుకోవ డంతో నష్ట పరిహారం ఇప్పించారు తప్ప ఆయా ఆస్పత్రిలో పై చర్యలు తీసుకోలేదు. అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## ఫర్నిచర్ సార్ ఎవరు

డ్రైవర్ ఇచ్చిన నెంబర్ ఏ సార్ ది?

సెలవు రోజున తరలించటంలో మర్మం ఉందా?

రెండు ట్రాలీ ఆటో లలో వెళ్తున్న బెంచ్ లు



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 15 :** స్కూల్ పిల్లలు కూర్చోని చదువుకునే (బెంచ్)ఇనుప బల్లలు స్క్రాప్ కు తరలి వెళ్లాయి. ఆదివారం మధ్యాహ్నం కుక్కునూరు మండలం నుంచి వెళ్తున్నట్టు సమాచారం. ఈ విషయాన్ని డ్రైవర్ ను అడగగా,సార్ వేశారు. తెలంగాణ లోని పాల్వంచ స్క్రాప్ (ఇనుప కొట్టు)కు తీసుకు వెళ్తున్నట్టు సమాధానం చెప్పగా,ఏ సార్ అని అడగగా,ఓ సార్ నెంబర్ ఇచ్చాడు. కానీ,ఆ సార్ కు ఎన్ని సార్లు చేసినా ఫోన్ ఎత్తలేదు. ఈ విషయాన్ని కుక్కునూరు మండల యంఈఓ బాబురావు ని వివరణ కోరగా,తనకు ఎటువంటి సమాచారం లేదని,అయినా పై అధికారులు అనుమతి ఉండాలని చెప్పారు.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

**సెప్టెంబర్ 17 నుండి 2అక్టోబర్ వరకు**



మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు గుంతకల్లు సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 2, రెండవ తేదీ వరకు రెండు వారాలపాటు," స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ " "(ఆరోగ్యవంతమైన మహిళ- శక్తివంతమైన కుటుంబం)అను సమగ్ర ఆరోగ్య ప్రచార మరియు సేవా కార్యక్రమము నిర్వహించి వలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేయడమైనది, ఇందులో భాగంగా డాక్టర్ గంగాధర్ నేతృత్వంలో పట్టణ ఆరోగ్య కేంద్రం భాగ్యనగర్, గుంతకల్లు లో ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యాలు, మహిళ ఆరోగ్యం పై అవగా హన పెంచడం,మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం,పోషక ఆహారాన్ని ప్రోత్సహించడం,కుటుంబాలను స్వశక్తి,చేయడం అనగా తమ జీవనోపాధికి,శక్తివంతం గా,పని చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచు కోవడానికి అందుకు దోహదం పడటం జరుగుతుందన్నారు. -పట్టణ ఆరోగ్య కేంద్రం, భాగ్య నగర్, గుంతకల్లులో సెప్టెంబర్, 17 న ప్రత్యేక వైద్య శిబిరాలు వైద్య నిపుణులు మరియు పారా మెడికల్ సిబ్బంది ద్వారా నిర్వహించడం జరుగుతుంది. వైద్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్ శాఖ, డి ఆర్ డి ఏ, మొదలగు శాఖల సమన్వ యంతో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి



- గోవుల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- ఏపి సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ
- వాండ్రంగి లో ఘనంగా గోమాత విగ్రహ ఆవిష్కరణ
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ ,ఎంపీ కలిశెట్టి
- గోవుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతాం
- గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించేందుకు కేంద్రంతో సంప్రదిస్తా : ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు
- ఉత్తరాంధ్రలో మొట్టమొదటి సారిగా గోమాత విగ్రహం ప్రతిష్ట చేయడం సంతోషకరం : ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు









**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్:** హిందువులు పవిత్రంగా పూజించే గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏపి సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ అన్నారు. తన జన్మస్థలం అయిన జి సిగడాం మండలం వాండ్రంగి గ్రామంలో తన తల్లి జ్ఞాపకార్థం శ్రీనివాసా నంద గోమాత విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు ,హెూమాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు , ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ గోహత్యలు జరగకుండా క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించేందుకు కేంద్రం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా ఉత్తరాంధ్రలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో గోమాత విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. గోవుల పరిరక్షణకు ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా నడుం బిగించాలన్నారు. ఈ సందర్భంగా స్వామీ శ్రీనివాసా నంద సరస్వతీ మాట్లాడుతూ సకల దేవతా స్వరూపం ,మూడు కోట్ల దేవతలు నివసించే గోమాతను ప్రతీ ఒక్కరూ పూజించాలని పూజించాలన్నారు. కలియుగ దైవం అయినటువంటి వెంకటేశ్వర స్వామి గోవులను పూజించి గోవిందుడు అయ్యాడని ,గోవులను కాచి శ్రీకృష్ణుడు గోపాలుడు అయ్యాడని వివరించారు. పూర్వం ప్రతీ ఒక్క ఇంట్లో గోవు ఉండేదని నేడు రోజురోజుకి గోవుకు అంతరించిపోతున్నాయన్నారు. ఎంతో మహిమ గల గోమాతను గ్రామంలో ప్రతిష్టించడం ద్వారా ప్రతీ ఒక్కరూ దర్శించి తరిస్తారని ,ఇదే తరహాలో ప్రతీ గ్రామంలో గోమాత విగ్రహాలను ,ప్రతీ ఇంటిలో గోమాతను పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బ్రాహ్మణ ,అర్చన సమాఖ్య జిల్లా అధ్యక్షులు బంకుపల్లి ఉమా శంకర శర్మ ,ఆనంద ఆశ్రమ ప్రధాన అర్చకులు , రవణ మహర్షి ఆశ్రమ ఆలయ అర్చకులు ఎన్ బాల సుబ్రమణ్య శర్మ , శ్రీకాకుళం చిన్నయ్య మిషన్ పరాత్మ నంద , బంకు పల్లి ఉమా శర్మ ,మండల అధ్యక్షులు కొమరాపు రవికుమార్ ,మాజీ ఎంపీపీ బాల బొమ్మ వెంకటేశ్వర్లు ,విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి,ధవళ పేట మాజీ సర్పంచ్ కంచరాన సూరన్న నాయుడు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుదిరెళ్ళ బుజ్జి ,ఎండ శ్రీను,ప్రజలు ,గ్రామ పెద్దలు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

- జాయింట్ కలెక్టర్ కె కార్తీక్



**సెప్టెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి( ప్రజా జ్యోతి )** ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్తో పాటు డిఆర్వో విజయకుమార్, జడ్పీ సిఇవో మోహన్రావు, డ్వామా పీడీ గంగాభవాని, డిపివో శ్రీధర్రెడ్డి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.


## జిల్లాలో యూరియా సమృద్ధిగా లభ్యం కలెక్టర్ భరోసా



**బాపట్ల సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీ సజావుగా జరుగుతుందని, యూరియా కొరత ఏ మాత్రం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచి పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆయన వివరించారు. సోమవారం రోజున మొత్తం 35 ఆర్ఎస్కే ( రైతు సేవా కేంద్రం ) కేంద్రాలు మరియు (పిఎసిఎస్) ద్వారా 4,983 మంది రైతులకు 220 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు తెలిపారు. అదనంగా జిల్లాలో మరో 220 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలో ఉండటంతో రైతులు ఎటువంటి భయం లేకుండా వచ్చి తాము అవసరమైన యూరియాను సులభంగా పొందవచ్చని కలెక్టర్ వివరించారు. రైతులు అధిక ధరలకు యూరియా కొనుగోలు చేయకుండా, కేవలం ప్రభుత్వ అనుమతిపొందిన విక్రయ కేంద్రాల ద్వారానే పొందాలని సూచించారు. యూరియా సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ జరుగుతుందని, ఎవరైనా అధిక ధరలకు అమ్మే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, ప్రతి రైతుకు సమయానుసారం ఎరువులు అందేలా కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ భూముల సాగులో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం ముందస్తుగానే సరఫరా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అందుకే ఎరువుల పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, ప్రతి ఒక్కరికీ అవసరమైన యూరియా అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలియజేశారు

# పట్టణంలోని కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు వేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ధర్నా

**గుంతకల్లు సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని రామ్ రెడ్డి కాలనీ, బాబు జగ్జీవన్ రామ్ కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు వేయాలని సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సర్కిల్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకుర్యాలీ నిర్వహించి, కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ భాగ్యలక్ష్మి కి వినతి పత్రం ఇచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ పట్టణంలోని ప్రజా సమస్యల ను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందినారని, కమిషనర్ ధనార్జన ధ్యేయంగా పనిచేస్తూ కార్యాలయం అంతటిని అవినీతిమయం చేస్తున్నారని, దీనివల్ల ప్రజలకు కార్యాలయం ఏ ఒక్క సమస్య పరిష్కారం కాకుండా ఉన్నది. పట్టణంలో పరిశుద్ధ లోపంతో వ్యాధులు వ్యాపి చెందుతున్నా యని, పేదల నివసిస్తున్న ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యంతో వహించడంతో డ్రైనేజీలు లేక పేదలు జ్వరాల బారిన పడుతున్నారని,సిసి రోడ్లు లేక ప్రమాదాలకు గురవుతున్నారని పేదల నివసిస్తున్న ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డెమోక్రసీ కమిటీ సభ్యులు రఘునాథ రెడ్డి, జిలాన్, సత్తార్, రామాంజ నేయులు, ప్రగతిశీల మహిళా సంఘం గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఆశ బి, పట్టణ కార్యదర్శి మాబూని, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రామదాసు,నారాయణ,భాష, జానయ్య,ఉసికేరి తదితరులు పాల్గొన్నారు.



# క్షవరవృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజా కుల సంఘాల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం



**గుంతకల్లు సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** క్షవర వృత్తిదారుల కడుపు కొడుతున్న కార్పొరేట్ సెలూన్స్ మంగలి షాపుల లైసెన్స్ రద్దు చేయండి అంటూ బీహార్ రాష్ట్రం నుంచి కార్పొరేట్ అగ్రకులస్తులు గుంతకల్ పట్టణంలోకి వచ్చి కార్పొరేట్ సెలూన్ షాపులను ఏర్పాటు చేయుట ను గుంతకల్ క్షవరవృత్తిదారుల సంఘం మరియు రజక సంఘం వాల్మీకి సంఘం మాదిగ దండోరా సంఘం సంచార జాతుల సంఘం వివిధ ప్రజా సంఘాలు సిఐటియు డివైఎఫ్ ఐ వామపక్ష అనుబంధ సంఘాలు కార్మిక సంఘాలు ముక్తకంఠంతో కార్పొరేట్ సెలూన్స్ మంగళ షాపుల లైసెన్సును రద్దుచేసి గుంతకల్లులో చిన్న చిన్న మంగళ షాపులను నిర్వహిం చుకొని జీవనం సాగిస్తున్న మంగలి కులస్తుల కుల వృత్తిని ప్రోత్సహించండి.ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్పొరేట్ సెలూన్ షాపులను గుంతకల్ పట్టణంలో అరికట్టండి అంటూ వివిధ సంఘాల నాయకులు కులస్తులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడడం జరిగింది. తక్షణమే ప్రజాప్రతినిధులు గవర్నమెంట్ అధికారులు కార్పొరేట్ సెలూన్స్ పై చర్యలు తీసుకొని స్థానిక క్షవరవృత్తి దారులు జీవనం చేయుచున్న వారికి వారి ఉపాధికి తోడ్పడే విధంగా చర్యలు తీసుకొని కార్పొరేట్ సెలూన్సును గుంతకల్ పట్టణంలో రద్దుచేసి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని అరికట్టి స్థానిక క్షవర వృత్తిదారుల వారికే బార్బర్ షాపులను కేటాయించాలని ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు.కార్పొరేటు సెలూన్ షాపులను నియంత్రించకపోతే వివిధ రూపాలలో క్షవరవృత్తు దారుల సంఘం ఆధ్వర్యంలో నిరసనలు చేపడతామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమైనది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ మాట్లాడుతూ మంగలి కులస్తులు ఎయిర్ కటింగ్ షేవింగ్ చిన్న చిన్న షాపులు బంకులలో వారి వృత్తితో జీవనం చేయుచున్నారు ఇలాంటి పరిస్థితుల్లో గుంతకల్ పట్టణంలోకి కార్పొరేట్ సెలూన్స్ వచ్చి వీరి జీవన విధానంపై వీరి కటింగ్ షాపులు సేవింగ్ షాపులపై ప్రభావం పడి వీరికి జీవనం లేకుండా పోతుందని కావున కార్పొరేట్ సెలూన్సు లైసెన్సు లను సంబంధిత ప్రభుత్వ అధికారులు తక్షణమే రద్దుచేసి స్థానిక మంగలి కులస్తుల జీవన విధానాన్ని కాపాడాలని వృత్తితో జీవనం సాగిస్తున్న దాదాపుగా గుంతకల్లు పట్టణంలో 1200 పైగా మంగలి కుటుంబాలు క్షవర వృత్తిపై ఆధారపడి జీవిస్తు న్నాయి,కావున అధికారులు మంగలి కులస్తులపై చొరవ చూపి,మంగలి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయడమైనది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ, క్షవర వృత్తిదారుల సంఘం అనంత పురం జిల్లా కన్వీనర్ భజంత్రీ శ్రీనివాసులు,రజక సంఘం రాష్ట్ర నాయకులు చాకలి దేవేంద్రప్ప, సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు, కాటికాపర్ల సంఘం రాష్ట్ర నాయకులు జగ్గిలి రమేష్, వాల్మీకి సంఘం నాయకులు మాచర్ల ఎల్లప్ప, సిఐటియు గుంతకల్ నాయకు లు సాకే నాగరాజు, డివైఎఫ్ఐ టౌన్ కార్యదర్శి సురేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు కేసి రమేష్, చౌరవృత్తిదారుల పట్టణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మంగలి ఆంజనేయులు,మంగలి అజయ్ కుమార్, మంగలి బాల మంగలి లీలా కుమార్,మంగలి శివకుమార్, మరియు గుంతకల్లు పట్టణ నూతన క్షవరవృత్తిదారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా హిందీ దివస్ మరియు ఇంజనీర్స్ డే వేడుకలు.





మోక్షగుండం.....నీ ఖ్యాతి అఖండం
శ్రీ సత్య సాయి స్కూల్ కరస్పాండెంట్ జి.వి రమణ ఆధ్వర్యంలో

**(ప్రజా జ్యోతి న్యూస్) వెల్దుర్తి సెప్టెంబరు 15** ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలతో అలంకరించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం హిందీ ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ దేశ ప్రజలందరినీ ఒక తాటిపై నడపడానికి ఒక భాష అవసరమని దేశంలోని ఎక్కువమంది ప్రజలు హిందీ మాట్లాడుతారని కావున హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించారు. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో హిందీ మూడవది. ఐక్యరాజ్యసమితిలో కూడా మన ప్రధాని నరేంద్ర మోడీ హిందీలో ప్రసంగించారు. కావున హిందీని జాతీయ భాషగా గుర్తించి మనమందరం హిందీ భాషను ప్రపంచ భాషగా విస్తరించాలని ఈ బాధ్యత ప్రతి విద్యార్థి తీసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరము విద్యార్థినిలు హిందీ భాష పాటకు నృత్యాన్ని ప్రదర్శించారు. హిందీ ఉపాధ్యాయులను డైరెక్టర్ మరియు హెచ్ఎం సన్మానించారు.తదనంతరము హెడ్మాస్టర్ గఫూర్ ప్రసంగిస్తూ 1861 సెప్టెంబర్ 15న జన్మించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన సందర్భాన్ని భారతదేశంలో ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారు.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రపంచం గర్వించదగ్గ భారతదేశపు మొదటి ఇంజనీరు. పండితుడు, రాజనీతిజ్ఞుడు.. మైసూరు సంస్థానానికి దివాన్ గా పని చేశారు. మైసూరులో గల ఆసియాలోనే అతిపెద్ద కృష్ణ రాజ సాగర్ కు చీఫ్ ఇంజనీరుగా పనిచేశారు. హైదరాబాదును మూసీ నది వరదల నుండి రక్షించడానికి పథకాలను రూపొందించారు. జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ మూసి,ఈసీ నదులపై నిర్మించాలని ప్రతిపాదించారు. విశాఖపట్నం ఓడరేవు భారీ అలలతో తీరం కోతకు గురయ్యే ప్రమాదం నుండి పాత ఓడలలో పెద్దపెద్ద బండరాలను వేసి నీట ముంచి అలల తీవ్రతను తగ్గించాడు. తిరుపతి ఘాట్ రోడ్డు డిజైన్కు కృషి చేశారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ రూపకర్త, ప్రాజెక్టులకు ఆటోమేటిక్ గేట్లను రూపొందించిన మొట్టమొదటి ఇంజనీరు.రైలు ప్రయాణంలో ధ్వని వేగా తేడాను బట్టి ట్రైన్ చైన్ లాగి తెగిన పట్టాల బారిన పడకుండా ఎంతోమంది ప్రాణాలను కాపాడాడు. అమెరికాలోని ఆనకట్టకు ఇండియా అను పేరు వచ్చే ఐదు రాళ్ళను అమర్చి ఇండియా ఘనతను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాడు. ఈయన కృషికి మెచ్చి బ్రిటిష్ ప్రభుత్వము 'నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్' బిరుదు నుంచి సత్కరించారు. నైట్ హుడ్, సర్ బిరుదుల నుంచి బ్రిటిష్ ప్రభుత్వము సత్కరించింది. భారత ప్రభుత్వము భారతరత్న అభివృద్ధితో గౌరవించింది. అంతేకాక మైసూర్ శాండల్ ఆయిల్ ఫ్యాక్టరీ, భద్రావతి ఐరన్ అంటే స్టీల్ కంపెనీ మరియు మైసూర్ విశ్వవిద్యాలయాలు వంటివి ఆయన సాధించిన ముఖ్య విజయాలు. ఇలా ఎన్నో ఎన్నెన్నో విజయాలు సాధించి భారతదేశ ఇంజనీరింగ్ ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య అనన్య సామాన్యుడు అజరామరుడు అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రభాకర్ రాజు, డైరెక్టర్ తిప్పారెడ్డి, నూర్ భాషా, మహబూబ్ బాషా, అయ్య స్వామి, సుబ్బన్న,పి ఈ టి పరుశురాం, మద్దిలేటి, నఫీసా చైతన్య, జ్యోతి, శివలక్ష్మి, జయలక్ష్మి, రేష్మ,షహీన్,వి. సుజాత ఏ సుజాత, రోజా బి, సులోచన,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి కొనసాగి ప్రజలు సంతోషంగా జీవించాలి కూటమి ప్రభుత్వం మళ్ళీ మళ్ళీ అధికారంలోకి రావాలి



**గుంతకల్లు సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కొనసాగి ప్రజలు సంతోషంగా జీవించాలి అంటే కూటమి ప్రభుత్వం మళ్ళీ మళ్ళీ అధికారంలోకి రావాలని టిడిపి గుంతకల్లు మండలం ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు.ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మండలం లోని తిమ్మాపురం గ్రామం లో స్మార్ట్ టేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొని మాట్లాడుతూ మొట్ట మొదటి సారి పేదవాడి ఆకలి బాధను తెలుసుకున్న ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించారు. 2024 ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అందించే సూపర్ హిట్ చేసాము.వైసిపి ప్రభుత్వంలో రేషన్ కార్డు మీద పట్టా పాసు పుస్తకాల మీద వారి ఫోటోలను ముద్రించుకు న్నారు దానికోసం కొన్ని వేల కోట్ల ప్రసాద్ వృధా చేశారు. ఇప్పుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏక్కడే గాని రాజకీయ నాయకుల ఫోటోలు లేకుండా నిష్పక్షపాతంగా పథకాలు అమలు చేస్తున్నారు.ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా దేశంలో ఎక్కడైనా రైస్ తీసుకోవచ్చు. దీని మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే మీ కుటుంబ సభ్యుల వివరాలు మరియు రేషన్ దుకాణం ద్వారా తీసుకున్న సరుకుల వివరాలు తెలుసుకోవచ్చు,రేషన్ షాపుల వద్ద కూడా క్యూఆర్ కోడు ఏర్పాటు చేయడం జరిగింది. మీకు ఎలాంటి ఇబ్బందులున్న అధికారులకు తెలియజేయ వచ్చును, గ్రామాలలో నాయకులు కలిసికట్టుగా ఉండి వైసిపి నాయకులు చేసే అబద్ధపు విష ప్రచారాలను తిప్పి కొట్టి ఐక్యతతో వచ్చే ఎన్నికలలో ఘనవిజయాలను సాధించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమాదేవి, గుంతకల్లు మండల మరియు తిమ్మాపురం గ్రామం ప్రజలు,టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తప్పుడు కేసులు బనాయించి చివరికి నాయమే గెలిచింది

- ఎమ్మెల్యే కూన రవికుమార్
- ఎమ్మెల్యే పై కేసు కొట్టివేసిన జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి జ్యోత్స్న



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వ హయంలో ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మరో 30 మందిపై పోలీసులు నమోదు చేసిన కేసులను పొందూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి జ్యోత్స్న కొట్టివేశారు. 2021 స్థానిక సంస్థలు ఎన్నికల సందర్భంగా పెనుబర్తిలో జరిగిన వివాదంలో అప్పుడు జిల్లా పార్టీ అధ్యక్షునిగా ఉన్న రవికుమార్ తో పాటు 30 మందిపై 148,353,188సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. వాద ప్రతివాదనలు జానియర్ సివిల్ జడ్జి బి జ్యోత్స్న కేసుకు కొట్టివేస్తూ తీర్పును ఇచ్చారు. తప్పుడు కేసులు నమోదు చేసిన చివరకు న్యాయమే గెలుస్తుందని రవికుమార్ స్పష్టం చేశారు.


## మదన్మోహన్ సూచనలతో షఫీ నాయక్ ఆధ్వర్యంలో సజ్జలు వితరణ



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న రోజు నుంచి రైతుల మేలు చేయాలని ఉద్దేశంతో ఇప్పటికే తన సొంత నిధులతో నాలుగు రోజులపాటు జెసిపి తో రాళ్లను తొలగించడం నిరుపయోగంగా ఉన్నటువంటి మార్కెట్ యార్డ్ భూభాగాన్ని చదును చేయడం వంటి కార్యక్రమాలు నాయక్ నిర్వహించాడు ఇప్పుడు ప్రజలకు రైతులు పండించిన సజ్జలను ప్రజలకు 50 కేజీల మూటను 1500 తో 40 క్వింటాళ్ల వరకు మంగళవారం మధ్యాహ్నం నుంచి మార్కెట్ యార్డు నందు అందుబాటులో ఉంటాయని ఆయన తెలియజేశాడు ఇవే కాకుండా చిరుధాన్యాలు ఎవరైనా రైతులు ఉంటే గిట్టుబాటు ధర కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చాడు బయట మార్కెట్లో సజ్జలు కేజీ ?40 పైన అమ్ముతున్నారని ఇక్కడ అప్పురూపాయలతోనే దొరుకుతాయని తెలియజేశారు

## విద్యుత్ లైట్లు వెలగక గ్రామస్తుల అవస్థలు

- సమస్యను మండల టిడిపి యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు దృష్టికి వెళ్లిన స్థానికులు
- సానుకూలంగా స్పందించి పంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లిన కండాపు
- లైన్ మెన్ తో మరమ్మత్తులు చేయించి సమస్యకు పరిష్కారం
- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక పంచాయతీ ఇల్లయ్య గారి పేట గ్రామంలో కొన్ని చోట్ల వీధి లైట్లు వెలగక గ్రామస్తుల ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్యను గత మూడు రోజుల క్రితం గ్రామంలో పారిశుధ్య పనులు చేయించిన టీడీపీ మండల యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన వెంటనే ఈ సమస్యను పంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్ళారు. సెక్రటరీ సానుకూలంగా స్పందించి లైన్ మెన్ ను పంపించి వీధి లైట్లు మరమ్మత్తులు చేయించారు. దీంతో తమ సమస్యకు పరిష్కారం చూపించిన కండాపు శ్రీనివాస రావు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ,డైరెక్టర్లను సన్మానించిన చైర్మన్ షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలం మార్కెట్ యార్డ్ చైర్మన్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎస్ ఎం డి సెపినాయక్ ఆయన టీం ను సన్మానించాడు సెక్రటరీ సి రమణమ్మ వైస్ చైర్మన్ సి మల్లికార్జున డైరెక్టర్లు రెడ్డమ్మ ఎస్ రాధిక, బిజెపి కృష్ణయ్య, హరి ప్రసాద్ పి మల్లికార్జున, ఏ వేదవతి కృష్ణ నాయక్ ఎం సుజాత ఎం విజయలక్ష్మి టి సాలమ్మ మీరందరినీ మర్యాదపూర్వకంగా శాలువా కప్పి దండలు వేసి స్వీట్లు ఇచ్చి సన్మానించాడు షఫీ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశాడు మీ అందరికి తోడుగా నేనుంటానని మనందరం కలిసి కలసికట్టుగా పని చేద్దామని తెలియజేశాడు

# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాము.





కాలినడకన పర్యటించిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

**పోడూరు, సెప్టెంబర్ 15,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆచంట వేమవరం వల్లూరు శివారు గెద్దాడవారి పాలెం లో ఆయన కాలినడకన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు తాడేరుపాలెం నుంచి గెద్దాడ వారి పాలెం వరకు వెళ్లే రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో డ్రైనేజీ అంతర్గత రహదారులు విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని గత ప్రభుత్వంలో గ్రామపంచాయతీలకు చెందాల్సిన నిధులు కూడా ఇతర శాఖలకు తరలించి గ్రామాలు కుంటిపడేలా చేశారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ల పెంపు అన్నదాత సుఖీభవ తల్లికి వందనం స్త్రీ శక్తి వంటి సూపర్ సిక్స్ పథకాలు దిగ్విజయంగా అమలు చేశామని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి లోటుగా ఉన్న దానిని చక్కదిద్ది అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పితాని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం





.సమావేశాన్ని బాయ్ కట్ చేసి న వైకాపా సర్పంచులు, ఎంపీటీసీలు
.సమావేశానికి అర్హత లేని వారిని అనుమతించవద్దు.
ఎమ్మెల్యే ముప్పిడి

**తాళ్లపూడి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్అధ్యక్షు లుజొన్నకూటి.పోసిరాజు అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈసమావేశానికి ముఖ్యతిథిగా కొవ్వూరు నియోజక వర్గశాసన సభ్యులు ముప్పిడి. వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈసమా వేశంలో వైకాపాస ర్పంచులు, ఎంపీ టీసీలు తమకు రావలసిన బిల్లులు మరియు 15 వ ఆర్థిక సంఘ నిధు లు మంజూరు కాబడిన వాటికి సంబంధించిన నిధుల గురించి ఎమ్మెల్యేతో ప్రస్తావించే సందర్భంలో దాని కి ఎమ్మెల్యే బదులు ఇచ్చే సమ యంలో కొంత మంది టిడిపి వర్గీయులు ఎమ్మెల్యేనే ప్రశ్నిస్తారా అనే పదం తో సమావేశంలో గందరగోళం ఏర్ప డింది. ఎమ్మెల్యే గొడవను సద్దుమ ణిగే ప్రయత్నాలు చేసి తన వర్గం నాయకులను బయటకు పంపే ప్రయత్నం చేశారు.కొంత సమయం గొడవ సద్దుమణిగింది. రావూరు పాడు జనసేన ఎంపీటీసీ వీరాహరి బాబు గత ప్రభుత్వ హయాంలో నిధులు గురించి మాట్లాడినప్పుడు నిధులు లేవని చెప్పిన నాయకులు ఇప్పుడు నిధులు గురించి మాట్లాడ టం హాస్యాస్పదంగా ఉందన్నారు. కానీ అప్పటికే ఆగ్రహించి ఉన్న వైసీపీ సర్పం చు లు, ఎంపీటీసీలు తమకు విలువ లేని చోట ఉండలే మని చెప్పి సమావేశాన్ని అర్ధాంతరం గా ముగించి సభ నుండి లేచి వెళ్ళి పోయారు. ఈ సందర్భంగా ఎంపీపీ పోసిరాజు మరియు సర్పంచ్ ల ఛాంబర్ అధ్య క్షుడు కొమ్మి రెడ్డి. పరశురామారావు మాట్లాడుతూ వైకాపా సర్పంచులకు పంచాయతీ లో నిధులు బిల్లు లు పెడితే సహక రించ వద్దని ఎంపీడీవో మరియు సెక్రటరీలకు హుకుం జారీ చేయడం సబబు కాదని అలాగే సభకు సంబం ధం లేని వ్యక్తులుజోక్యం చేసుకోవ డంవల నసభ గంద రగోళంగా మారిందన్నారు. సర్వ సభ్య సమావేశానికి అర్హత లేని వారిని సమావేశ హాలు లోనికి అను మతించవద్దని ఎమ్మె ల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

# దర్గామిట్ట పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా యస్.పి. శ్రీమతి డా.అజిత వేజెండ్ల, గారు





**సెప్టెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** పోలీసు స్టేషన్ల పరిధులు, భౌగోళిక స్థితిగతులు, పరిసరాలను, పోలీసు స్టేషన్స్ మ్యాప్స్, చార్ట్ లను, రిసెప్షన్ గదిని పరిశీలించి, స్టేషన్స్ పరిధిలో ఉన్న నేర మరియు శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించిన యస్.పి. గారు. గత మూడు సంవత్సరాల కాలంలో క్రైమ్ ఏవిధంగా ఉందో రికార్డులను పరిశీలించి, తగిన ఆదేశాలు జారీ చేసారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ లు, సస్పెక్ట్ లు మరియు పాత నేరస్తులపై నిఘా పెంచాలి. క్రిమినల్ చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని హత్య, దోపిడీ, ఇతర తీవ్ర నేరాల కేసులలో ముద్దాయిలపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని ఆదేశాలు. యాక్టివ్ గా ఉన్న రౌడీ షీటర్స్ పై యాక్ట్ నమోదు చేయాలని ఆదేశాలు. చట్ట వ్యతిరేక అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశాలు. విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేయాలని, చైన్ స్నాచింగ్ నియంత్రణకు గట్టి ఆదేశాలు జారీ. మిస్సింగ్, బాడీలీ ఆఫెన్స్, మర్డర్, అనుమానాస్పద మరణాలు, హత్యాయత్నాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి. దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి. నమోదైన కేసులలో దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించి, పలు సూచనలు చేసిన యస్.పి. గారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ సమర్థవంతమైన సేవల ద్వారా జిల్లా పోలీస్‌శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలి. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలకు స్పందించి, వారికి భరోసా కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో రైటర్, అసిస్టెంట్ రైటర్ , కంప్యూటర్ ఆపరేటర్ , కోర్టు విధులు, సాధారణ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తమకు కేటాయించిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి. ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది చక్కని యూనిఫాం ధరించాలని, సమయ పాలన పాటించాలని, జవాబుదారీతనంగా విధులు నిర్వహిచాలని ఆదేశాలు. పోలీస్ సిబ్బంది కేటాయించిన గ్రామాలు/వార్డులలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఆయా ప్రాంతాల్లో శాంతి భద్రతల సమాచారాన్ని సేకరించి, ఎక్కడైనా ఏవైనా సున్నితమైన అంశాలు ఉంటే సదరు పోలీస్ స్టేషన్ అధికారి దృష్టికి తీసుకువచ్చి, వాటిని వేగంగా పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు స్టేషన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, లో ఏమైనా ఫైల్స్ పెండింగ్ ఉన్నాయా అని అడిగి, వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యాచరణలు, నూతన ప్రణాళికలను అమలు చేస్తామని, ప్రతి వారం మెన్ గ్రీవెన్స్ ఉంటుందని, అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భనలో జిల్లా యస్.పి. గారితో పాటు టౌన్ శ్రీమతి సింధు ప్రియ, శ్రీ శ్రీనివాసరావు, దర్గామిట్ట శ్రీ రోశయ్య, -1 శ్రీ వెంకటేశ్వరరావు గార్లు మరియు సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతగిరి గ్రామానికి మంచినీటి కష్టాలు.

**అనంతగిరి మండలం సెప్టెంబర్ 15. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరిగ్రామానికి రోజురోజుకు మంచినీటి కష్టాలు ఎదురవడం వల్ల స్థానికప్రజానీకం తీవ్ర ఇబ్బందులుఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు వాపోతున్నారు. మంచినీటి సమస్యపై అనేకమార్లు నాయకులకు.అధికారులకు పరిస్థితి విన్నవించిన ఉపయోగం లేదని నీటి సమస్య కారణంగా అనేక అవస్థలు పడుతూ కలుషితమైనఊటగెడ్డ నీరును అన్ని అవసరాలకు ఉపయోగించుకోవలసిన దుస్థితి స్థానికులకు ఏర్పడిందని మండల కేంద్రంలో పరిస్థితిఇలా ఉంటే మారుమూల గ్రామాలల పరిస్థితిఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉందని మహిళలు చెప్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మంచినీటి కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

## బాపట్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ప్రారంభం



**బాపట్ల సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం బాపట్ల పట్టణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణం 11వ వార్డులో అర్హులైన కుటుంబాలకు కొత్తగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన కీలక పథకాలలో స్మార్ట్ రేషన్ కార్డులు ఒక ప్రధానమైనవని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి రూపొందించిన ఈ స్మార్ట్ కార్డుల ద్వారా ప్రభుత్వ సబ్సిడీ ఉత్పత్తులు పారదర్శకంగా, వేగవంతంగా లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇకపై ఎటువంటి అవినీతి లేకుండా, నకిలీ కార్డుల సమస్యలు లేకుండా రేషన్ సరఫరా సజావుగా జరుగుతుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు తెలిపారు .ఈ కార్యక్రమంలో డీఎస్ఓ భాష, ఆర్డీ ఓ గ్లోరియా, తహసీల్దార్ సలీమా, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జ్ సూరగాని శేఖర్ పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారునికి పూర్తి పారదర్శకతతో ప్రయోజనాలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రజలు ఈ స్మార్ట్ కార్డుల పంపిణీని ఆనందంతో స్వాగతించారు. స్థానికులు మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టడం వల్ల తమకు కలిగే సౌలభ్యం ఎంతో ఉంటుందని, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేద కుటుంబాలకు ఆశీర్వాదంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**బాపట్ల సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి. ఉమామహేశ్వర్ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన 54 మంది అర్జీదారులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎస్పీకి స్వయంగా వినిపించారు.ఎస్పీ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. నిర్దిష్ట గడువులోగా సమస్యలు పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశిస్తూ, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఎస్ఐ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వీసు లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించడం సరికాదు ఆపస్



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ ఆ బి ర స్ ఎం తరపున ఉపాధ్యాయుల సేవా భద్రతకు సంబంధించి ప్రధాన మంత్రికి ఉద్దేశించిన విజ్ఞప్తి పత్రాన్ని అన్నమయ్య జిల్లా రెవెన్యూ అధికారి డి రో ఓ మధుసూదన్ రావు గారికి ఈ విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించాము. సుప్రీంకోర్టు 01.09.2025 ఇచ్చిన తీర్పు ప్రకారం సేవలో ఉన్న ఉపాధ్యాయులందరికీ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ టీ ఈ టీ తప్పనిసరి చేసిన నిర్ణయం కారణంగా, లక్షలాది మంది ఉపాధ్యాయుల భవిష్యత్ మరియు జీవనోపాధి అనిశ్చితిలో పడింది. అంతే కాక అనేక పరీక్షల లో నెగ్గి , ఉపాధ్యాయ వృత్తి లో దీర్ఘ కాలంగా కొనసాగుతున్న వారిని టెట్ రాయమనడం ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని అవమానించినట్టు అవుతుంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల గౌరవం మరియు సర్వీసు భద్రతను కాపాడటానికి ప్రధాన మంత్రిగారు తక్షణ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఆపస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు రాష్ట్ర కార్యదర్శి వెంకట్రామి రెడ్డి జిల్లా కార్యదర్శి బాలాజీ ఆపస్ నాయకులు భూషణయ్య , మోహన్ నాయక్ పాల్గొన్నారు

## పీజీఆర్ఎస్ అర్జీలను సమయానుకూలంగా పరిష్కరించాలి

ఇంచార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్



**బాపట్ల సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పీజీఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కారం అనంతరం లబ్ధిదారులకు తప్పనిసరిగా ధృవీకరణ పత్రం ఇవ్వాలని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి.ఆర్.ఓ జి. గంగాధర్ గౌడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 164 అర్జీలు నమోదు కాగా, అన్నదాత సుఖీభవ పథకం కింద 14,458 అర్జీలు ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని ఆదేశించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, సమస్య పరిష్కారమైతే తెలుగులోనే లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని సూచించారు.సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, కాచి వడపోసిన నీటిని మాత్రమే తాగాలని తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్తి నారి సశక్తి పరివార్ అభియాన్ కింద జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, వైద్యాధికారి డా. విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.





**కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 81 ఫిర్యాదులు.**
**ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**
**ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులు మోసపోకండి,పోటి పరీక్షల ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి. డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇస్తామని చెప్పే వ్యక్తులను ఎవ్వరిని నమ్మవద్దు... మోసపోవద్దు**

**(ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబరు 15** కర్నూల్ కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 1)నా భార్యకు ఎస్ బి ఐలో అసిస్టెంట్ మెనేజర్ ఉద్యోగం ఇప్పిసామని చెప్పి మాసుమాన్ దొడ్డి గ్రామానికి చెందిన ఉపేంద్ర రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని ఎమ్మిగనూరు , మసీదు పురం గ్రామానికి చెందిన కొండయ్య ఫిర్యాదు చేశారు. 2) డిజిటల్ అరెస్టు పేరుతో తెలియని వ్యక్తులు ఫోన్ చేసి భయాందోళనకు గురి చేశారని, వాట్సాప్ లో ఫేక్ వారెంట్ పంపి 2 రోజుల పాటు ఎవరికి చెప్పనివ్వకుండా భయ భ్రాంతులకు గురి చేసి, ఆస్తులను సీజ్ చేస్తామని నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేసి రూ. 8 లక్షల 40 వేలు తీసుకున్నారని రికవరీ చేసి న్యాయం చేయాలని కర్నూలుకు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. 3) నా కంది పంట ను ముగ్గురు వ్యక్తులు కలిసి ఉద్ధ్వే శపూర్వకంగా నాశనం చేసి నష్టం కలిగించారని చట్ట ప్రకారం న్యాయం చేయాలని ఉలిందకొండ గ్రామం కు చెందిన ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. 4) మీను (ష్యూరిటి) ఇచ్చి ట్రాక్టర్ ఇప్పించాను. ట్రాక్టర్ తీసుకున్న రామాంజనేయులు గౌడ్ నమ్మించి, మోసగించి ట్రాక్టర్ తో ఉడాయించి వెళ్ళిపోయాడు , పరారీలో ఉన్న అతని పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, సోమిశెట్టి నగర్ కు చెందిన సుదర్శన్ ఫిర్యాదు చేశారు. 5) ఇల్లు బాడుగ కి ఇచ్చాము. కోర్టు ద్వారా ఉత్తర్వులు వచ్చినా కూడా ఖాళీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, బుధవార పేట కు చెందిన మాదక్క ఫిర్యాదు చేశారు. 6) మండల సర్వేయర్,గ్రామ సర్వేయర్ గ్రామ తలారి వి.ఆర్.ఓ , కురువ తిప్పన్న కలిసి 3 ఎకరాల 70 సెంట్ల భూమి లో కొంత భాగాన్ని ఆక్రమించడానికి పొలం దగ్గర హద్దు రాళ్ళు తీసివేసి ముందుకు జరిపినారని న్యాయం చేయాలని పత్తికొండకు చెందిన పెద్దహుల్తెన్న ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తాము ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.

# గోపవరం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట సిపిఎం ధర్నా





**గోపవరం సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం ఉదయం 10 గంటలకు, బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు, పుచ్చలపల్లి సుందరయ్య నగర్ ప్రజలు పి.ఎస్. నగర్ లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, గోపవరం మండలం సిద్ధమ్మ పేరంటాల నుండి గోపవరం ఎమ్మార్వో ఆఫీస్ వరకు ప్రదర్శనగా వెళ్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ ధర్నా ను ఉద్దేశించి మాట్లాడుతూ. భారతదేశ మొదటి ప్రతిపక్ష నాయకులు, కమ్యూనిస్టు గాంధీగా పిలవబడ్డ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పేరుతో 2001 డిసెంబర్లో భూ పోరాటం నిర్వహించిన సిపిఎం నాయకులు, కార్యకర్తలు 18 రోజులు సెంట్రల్ జైలు జీవితం అనుభవిస్తే 3600 కుటుంబాలకు ఇళ్లస్థలాలు పంపిణీ జరిగిందని, ఆనాడు ఆ భూమిలో ఉన్న భూకబ్జా దారుల నకిలీ పట్టాలన్నిటిని, తర్వాత కాలంలో రెవెన్యూ అధికారులు రద్దు చేశారన్నారు. 2025 నాటికి నాలుగు రాష్ట్ర ప్రభుత్వాలు, మూడు రాజకీయ పార్టీల పరిపాలన మారినా.ఏడు మంది సీ.ఎం.లు మారినా 9 మంది కలెక్టర్లు మారినా15 మంది ఎమ్మార్వోలు మారినా ఇప్పటికీ పి.ఎస్.నగర్ ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు పూర్తిగా అందడం లేదన్నారు. భారత రాజ్యాంగం చే గుర్తించబడ్డ ట్రాన్స్ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్ ప్రకారం 12 సంవత్సరాలు ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తులు ఉంటే ఆ భూమి వారికి పట్టాగా ఇవ్వాలని చట్టం చెప్తున్నా ఇప్పటివరకు పట్టాలు ఎందుకు మంజూరు చేయలేదని వారు ప్రశ్నించారు. పి ఎస్ నగర్ అభివృద్ధి కొరకు ప్రజలందరూ పోరాట మార్గం ద్వారా పాలకుల పై అధికారుల పై ప్రజా ఉద్యమ ద్వారా ఒత్తిడి పెరుగుతేనే అభివృద్ధి జరుగుతుందని వారు గుర్తు చేశారు. సీఎం గారు కామన్ మ్యాన్ గా ప్రతిరోజు వీడియోలో చెప్తున్నారని పి.ఎస్. నగర్ లోని కామన్ మ్యాన్ కష్టాలు వారి దృష్టికి స్థానిక టిడిపి నాయకులు ఎందుకు తీసుకువెళ్లడం లేదని వారు నిలదీశారు. అధికారంలోకి ఏ రాజకీయ పార్టీ వచ్చినా రాజకీయాలకు అతీతంగా ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని దానికి భిన్నంగా బద్వేల్ నియోజకవర్గంలో అధర్మం నాలుగు పాదాలపై ఉందని విమర్శించారు. అన్యాయాలకుగురయే ప్రజలు ఉద్యమ స్ఫూర్తి ఆయుధాలుగా మారకముందే ప్రజల అసంతృప్తిని తెలుసుకొని, ప్రజా రంజకంగా పరిపాలన సాగించడం మంచిదని హితవు పలికారు. బద్వేలు పట్టణం రాజకీయ చైతన్యం కలిగిన ప్రజలతో నిండిన పట్టణమని వారు గుర్తు చేశారు. బద్వేల్ పట్టణంలోని జనాభాలో 30% కమ్యూనిస్టులు వేసిన కాలనీలలో జీవిస్తున్నారు ఈవాస్తవాన్ని పాలకులు ఉన్నతాధికారులు గమనించాలన్నారు. ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని స్థానిక ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే జవాబుదారీతనం లేకపోతే పాలక ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు గుణపాఠం నేర్పిస్తారని హెచ్చరించారు. ధర్నా అనంతరం గోపవరం ఎమ్మార్వో త్రిభుషన్ రెడ్డి గారికి ప్రజల యొక్క ఇళ్ల స్థలాల పట్టాల దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఒక నెల రోజుల లోపే ఈ అప్లికేషన్ లన్ని ఆన్లైన్ చేసి ఎంక్వయిరీ కి పంపిస్తానని ఎమ్మార్వో హామీ ఇవ్వడంతో ధర్నా ముగించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బద్వేల్ పట్టణ సిపిఎం కార్యదర్శి కే.శ్రీను, పట్టణ కమిటీ సభ్యులు ఎం.చిన్ని, బాబు, శివ, సుబ్బరాయుడు, మోక్షమ్మ, కైరన్ బి, శాఖా కార్యదర్శులు కొండయ్య, బాలమ్మ, మస్తాన్ బి, పార్టీ కార్యకర్తలు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, పద్మ, రామలక్ష్మమా, ఫాతిమా, బాలస్వామి, మాధవి, చంద్రకళ, కృష్ణవేణి, రమాదేవి, సిద్ధమ్మ, తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# సోమిరెడ్డి “యస్” ట్యాక్స్ దారుణం




**సెప్టెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు సర్వేపల్లిలో జరుగుతున్న అన్యాయాలు, దుర్మార్గాలను ప్రశ్నిస్తే, సమాధానం చెప్పలేక సోమిరెడ్డి, సోమిరెడ్డి పెయిడ్ ఆర్టిస్టులు గోవర్ధన్ రెడ్డి గురించి మాట్లాడుతూ, అయోమయ పరిస్థితులు సృష్టిస్తున్నారు. గోవర్ధన్ రెడ్డి గారు కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న దుర్మార్గాలను, దౌర్జన్యాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల తరఫున పోరాటం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు ప్రజలతో కలిసి నడుస్తున్నారు. సోమిరెడ్డి అవినీతి సంపాదనకు అడ్డువస్తున్నారని అక్రమ కేసులు పెట్టి, 86 రోజులు జైలులో ఉంచారు. కూటమిలో గాలిలో గెలిచిన 164 మంది శాసనసభ్యుల్లో మొదటి వాడు సోమిరెడ్డి. 5 సార్లు ఓడిపోయి, రాజకీయాలు చాలించుకునే సమయంలో గలివాటంగా గెలిచినవాడు సోమిరెడ్డి. నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి గారి ఇంటిపై దాడి చేస్తే, ఖండించని స్వార్థపరుడు సోమిరెడ్డి. సోమిరెడ్డి గెలిచిన రోజు నుండి ప్రజల గురించి ఆలోచన చెయ్యకుండా, అక్రమ సంపాదనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడు. సోమిరెడ్డి కోట్లు గడిస్తూ, సర్వేపల్లిని సర్వనాశనం చేస్తున్నాడు. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు “యస్” ట్యాక్స్ పేరిట ఏ కంపెనీ వదలకుండా దండుకుంటున్నారు. సోమిరెడ్డి ఏ ఒక్కటి వదలకుండా పంచభూతాలను దోచుకుంటున్నాడు. ఆఖరికి సర్వేపల్లి నియోజకవర్గంలో టీ షాపు పెట్టాలన్న సోమిరెడ్డికి, సోమిరెడ్డి కొడుకుకు “యస్.” ట్యాక్స్ కట్టకుండా పెట్టేందుకు లేని పరిస్థితులు. ఇరిగేషన్ పనుల నుండి చిన్న చిన్న పనులలో కూడా కక్కుర్తి పడుతున్న వ్యక్తి సోమిరెడ్డి. సోమిరెడ్డి అన్యాయాలను మా నాయకుడు గోవర్ధన్ రెడ్డి గారు ప్రశ్నిస్తే, జైలుకు వెళ్లారని అవహేళనగా మాట్లాడటాన్ని మేము ఖండిస్తున్నాం. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినంత మాత్రాన మా నాయకుడు గోవర్ధన్ రెడ్డి గారిని ప్రజల నుండి విడదీయలేరని ఇప్పటికే సోమిరెడ్డికి అర్థమైంది. మా నాయకుడు గోవర్ధన్ రెడ్డి గారు నాగంబుట్ల వారి కండ్రిక గ్రావెల్ త్రవ్వకాలు అనుమతులు చూపించమంటే, చూపించలేక గోవర్ధన్ రెడ్డి గురించి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. సోమిరెడ్డికి నీతి, నిజాయితీ ఉంటే, గోవర్ధన్ రెడ్డి గారు అడిగిన అనుమతులు చూపించాలి. సోమిరెడ్డి కి దమ్ము, ధైర్యముంటే మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు కోరిన విధంగా సర్వేపల్లిలో జరుగుతున్న గ్రావెల్ త్రవ్వకాలపై సిబిఐ ఎంక్వయిరీ వేయించాలి. సర్వేపల్లి ప్రజలు నాయకుడంటే గోవర్ధన్ రెడ్డి గారి పేరే తల్చుకుంటున్నారు తప్ప, ప్రజలు తన అక్రమ సంపాదన కోసం పట్టి పీడిస్తున్నా సోమిరెడ్డి గురించి బాధపడుతున్నారు. నాయకుడిని వదిలి దోపిడీదారుడు గెలిచాడని సర్వేపల్లి ప్రజలు బాధపడుతున్నారు. కొంత మంది టిడిపి నాయకులు సోమిరెడ్డి అధికారానికి పావులుగా మారుతున్నారు. మీ పేరు చెప్పుకొని దండుకుంటున్న సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు మాటలు విని మా నాయకుడిపై నానా మాటలు మాట్లాడటం సరైన పద్ధతి కాదు. ఆ నాయకులు గుర్తుపెట్టుకోవాలి రేపు అధికారం మారితే, అధికారాన్ని చూసుకొని మీరు చేసిన అరాచకాలకు, దౌర్జన్యాలపై విచారణ చేపట్టి, శిక్ష పడేలా చేస్తాం. ప్రతిదానికి పదింతలు చెల్లిస్తారు. సోమిరెడ్డి సర్వేపల్లిలో జరుగుతున్న గ్రావెల్ త్రవ్వకాలకు అనుమతులు ప్రజలకు చూపించాలి. పెయిడ్ అరిస్టుల చేత మా నాయకుడిపై నోరు జారితే సహించం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు సర్వేపల్లిలో చేస్తున్న అక్రమాలపై ప్రజా పోరాటం చేస్తాం, ప్రజల ముందు సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకుని దోషిగా నిలబెట్టే కార్యక్రమం చేపడుతామని తెలియజేస్తున్నాం.

## గ్రామపంచాయతీల అభివృద్ధి లో పొదుపు సంఘాలను భాగస్వామ్యం చేయాలని జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ అధికారులకు సూచించారు.




**సెప్టెంబర్ 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సోమవారం నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో గ్రామ సమృద్ధి, స్థైర్యం ( పై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ కమిటీ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వ రూపొందించిన ఈ ప్లాన్ లక్ష్యాలను ప్రజలందరికీ చేరువ చేయాలని సూచించారు. డిఆర్డిఏ పరిధిలోని పొదుపు సంఘాలను గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గా ఆయన చెప్పారు. నాగరాజకుమారి మాట్లాడుతూ అనే కార్యక్రమంపై గ్రామ స్థాయిలో లు పొదుపు సభ్యులుకు జీవనోపాధులు, ప్రజావస్తు సేవలు, సామాజిక అభివృద్ధి మొదలైన అంశాలపై నివేదికలు తయారు చేసి అక్టోబర్ రెండవ తేదీన జరిగే గ్రామ సభలలో ప్రవేశపెట్టాలన్నారు. ఈ సందర్భంగా మిగిలిన ప్రభుత్వ విభాగాలను గ్రామ స్థాయిలో సమన్వయం చేయాలని జిల్లా అధికారులకు సూచించారు.

## గోడ కూలి విద్యార్థి మృతి బాధాకరం

**కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దిగ్భ్రాంతి**




**(ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్ 15** కర్నూలు నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో గోడకూలి విద్యార్థి మృతి సంఘటనపై కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ ఎం. శ్రీహర్ష దిబ్బంతి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో బాలుడు ప్రాణాలు కోల్పోవడం తనకు ఎంతో బాధ కలిగించిందని ఆయన పేర్కొన్నారు. బాలుడి కుటుంబానికి ప్రగతి సమితి తరఫున సానుభూతి తెలియజేస్తూ, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, గాయపడ్డ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అయ్యో పాపం..! పాత్రికేయుని దుస్థితి



**ఓబుళవారిపల్లి సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా ఓబుళవారిపల్లి మండల పరిధిలోని చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్డు, టీ.బలిజపల్లి రోడ్డులోని భద్రద్రి కాలనీలో నివాసం ఉండే పొన్న వెంకటరమణయ్య గత 22 సంవత్సరాలుగా ఆంధ్రప్రభ, రాజ్ న్యూస్, భారత్ టుడే వంటి పత్రికలు, చానెల్‌లలో పాత్రికేయునిగా సేవలందించారు.అయితే విధి నిర్వహణలో భాగంగా 2022 ఫిబ్రవరి 3న రాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అప్పటి నుంచి మంచానికే పరిమితమైపోయారు. ఒకప్పుడు అందరితో కలిసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు విశేష సేవలందించిన వెంకటరమణయ్య ఇప్పుడు ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పాత్రికేయుల సంక్షేమం కోసం పోరాడే యూనియన్లు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఇప్పటికైనా ముందుకు వచ్చి తాను, తన కుటుంబాన్ని ఆదుకోవాలని కన్నీటి స్వరంతో కోరుతున్నారు.

## పంచాయతీలకు వచ్చిన నిధులను ఆపే ఉద్దేశం నాకు లేదు ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి, సెప్టెంబర్15,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల కార్యాయంలో సోమవారం సర్వసభ్యసమావేశంఅర్ధాంతరంగాముగిసినఅనంతరంఎమ్మెల్యేముప్పిడి.వెంకటేశ్వరరావుమాట ్లాడుతూ సర్పంచులు, ఎంపీటీ సీలు సభ నుంచి అర్థాంతరం గా వెళ్లిపోవ డం పద్ధతి కాదని అన్నారు.15వ ఆర్థికసంఘం2024,25నిధులువచ్చిఉన్నాయని ఆ నిధులను ఎమర్జెన్సీ పనులపై ఉపయోగించాలని అన్నా రు. గత ప్రభు త్వం లో విడుదలైన నిధులు ప్రజలకు ఖర్చు పెట్టకుండా జగన్మోహన్ రెడ్డి నిధులను స్వాహా చేశారని ఎద్దేవాచేశారు. ప్రస్తుతం పంచాయతీ నిధుల ను అత్యవసర పరిస్థితుల్లో డ్రై నేజీలకు వీధిలైట్లకు, త్రాగు నీటికి మరియు పంచాయతీ సిబ్బందికి కాకుండా అదనపు ఖర్చు లకింద30% నిధులు ఖర్చు చెయ్యాలని మిగిలిన నిధులను కల్వర్టుల ను రోడ్లకుఉపయోగించాలనిఅన్నారు.అంతే గాని నిధులను ఆపే ఆలోచన తనకు లేదని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పంచాయతీల కు సంబం ధం లేకుండా బోర్లు వేయించడం మోటార్లు వేయించడం జరిగింద న్నారు. పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు

# రాయచోటిలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు






**రాయచోటి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి విశ్వేశ్వరయ్య చేసిన సేవలు అపారమని, నదులపై ఆనకట్టలు నిర్మించి వ్యవసాయ అభివృద్ధికి, ఆర్థిక పురోగతికి దోహదపడ్డారని పేర్కొన్నారు. సమయపాలన, నిబద్ధత, శాస్త్రీయ దృక్పథాన్ని ఆయన జీవితంనుండి నేర్చుకోవాలని విద్యార్థులను ప్రేరేపించారు. కార్యక్రమంలో (కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా) స్టూడెంట్ చాప్టర్‌ను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ కళ్యాణ్ సర్వేపల్లి పాల్గొని, ఇది విద్యార్థులకు పరిశ్రమలతో అనుసంధానంగా పనిచేసి నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. వర్క్‌షాపులు, సెమినార్లు, ఇంటర్న్‌షిప్‌లు వంటి అవకాశాలను అందిస్తుందని పేర్కొన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రానిక్ మోడల్స్‌ను ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించి, వాటి పనితీరును జూనియర్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అటల్ టింకరింగ్ సావనీర్‌ను కూడా ఆవిష్కరించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, దేశ అభివృద్ధికి యువత శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వీ. బాలాజీ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుక విద్యార్థుల్లో ఇంజనీరింగ్‌పై ఆసక్తిని పెంచడంతో పాటు, సేవాభావం, సమయపాలన, నిబద్ధత వంటి విలువలను పెంపొందించేలా స్ఫూర్తిదాయకంగా సాగింది.

# అత్త సొమ్ము అల్లుడు దానం

**బాబు గారి పిపిపీ బినామిలాకే ప్రాపర్టీ**

**జగన్ గారు తెచ్చిన మెడికల్ కాలేజీలు బాబు గారి సొత్తు మాధురి దానం**

**ప్రజల సొమ్ముతో నిర్మించిన మెడికల్ కాలేజీలు ప్రజలకే అంకితం చేయాలి**

**వైయస్సార్ సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**




**రాయచోటి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఏపీలో కొత్త మెడికల్ కాలేజ్ కి అనుమతి ఇచ్చింది.ఏపీలో ఎవరైనా మెడికల్ కాలేజ్ పెట్టాలనుకుంటే. వాళ్లు సొంతంగా స్థాపించవచ్చు.అందుకు గానూ ప్రభుత్వ కాలేజీలు ప్రైవేటుపరం చేయాల్సిన అవసరం లేదు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ.చంద్రబాబు గారు ప్రైవేటు కాలేజీలు నిర్మించి అనుమతులు తెచ్చుకుని నడపొచ్చు దానికోసం పేద ప్రజల కోసం నిర్మించిన మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయడం అవసరం లేదు బాబు గారు.ప్రజల సొమ్ముతో నిర్మించిన కాలేజీలను పీపీపీ పేరు చెప్పి ప్రైవేటువాళ్లకు అప్పగించడం ప్రజలు ఎన్నటికీ సహించరు. మిమ్మల్ని ఎప్పటికీ క్షమించరు బాబు గారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచిపోయిన ఇప్పటికి బాబు గారు చేసింది ఏమన్నా ఉన్నదంటే ఏమీ ఉండదు కానీ అన్ని ఆయనే అన్ని చేసినట్టు కవరింగ్ ఇచ్చుకుంటూ తన పచ్చ ఛానల్లో పచ్చ పత్రికల ద్వారా ప్రజలకు తానే చేసినట్టు నమ్మబలుకుతూ ఉంటాడు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తన అధికారంలో ఉన్నప్పుడు ఎంతో కష్టపడి ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఉండాలని వైద్యం కోసం పేద ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడకూడదని 17 మెడికల్ కాలేజీలు తెచ్చి. ఆరోగ్యశ్రీని ఆరోగ్యంగా ఉంచాలని ప్రతి మనిషికి 25 లక్షలకు పెంచి వెయ్యి రూపాయల పైన వైద్యాన్ని ఆరోగ్యశ్రీలో చేర్చి పేదల ప్రజలకు ఎంతో దోహదపడ్డారు. విద్యా వైద్యాన్ని ఆయన చేరువ చేశాడు నాడు నేడు కింద కొన్నివేల స్కూళ్లను సుందరీకారంగా తీర్చిదిద్దుతూ ప్రైవేటు స్కూల్స్ కన్నా గవర్నమెంట్ స్కూలు బాగున్నదని చేసి చూపించాడు. అది నిజమైన నాయకుడి లక్షణం ఆ లక్షణం ఒక్క జగన్మోహన్ రెడ్డి గారికి ఉన్నది. బాబు గారు ఎప్పటికి మీరు ఏమి చేయరు చేయకపోగా ఇతరులు చేసిన దాన్ని పప్పులు బెల్లం మాదిరి పంచడం. అత్త సొమ్మును అల్లుడు దానం చేసినట్టు చేయడం మీకు మొదటి నుంచి అలవాటు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం చేయడం.. ఎంబీబీఎస్ సీట్లకు ఎన్నార్ఐ కోట కింద ఏడాదికి 58 లక్షలు ధరలు నిర్ణయించడం అన్నీ. బాబు. కనుసన్నల్లో. జరుగుతున్నాయి.పీపీపీ మోడ్ అంటూ వ్యవస్థలను ప్రైవేటుకు అమ్ముకోవడమే చంద్రబాబు విజన్ అని మరోమారు రుజువైంది.మీ పచ్చ పత్రికల వాళ్ళకి మీకు అనుకూలమైన వాళ్లందరికీ కూడా ఇప్పుడు వేల ఎకరాలు భూములు దారతత్వం చేస్తున్నారు. వాటిలో భాగంగానే మెడికల్ కాలేజీలు కూడా దానం చేయడానికి సిద్ధమైనారు అయ్యా బాబు గారు. నువ్వు ఏమి చేయకపోయినా పర్వాలేదు పేదవాడు డాక్టర్ కావాలన్న కలని నిజం చేసి పేదవాడు డబ్బులకు ఇబ్బంది పడకుండా వైద్యం అందాలన్నది జగన్మోహన్ రెడ్డి గారి పేదవారి కోసం కన్న కలను నిజం చేయాలని కోరుకుంటున్నాను. అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. చంద్రబాబు గారిని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు శివశంకర్ యాదవ్. బుజ్జి బాబు. నవాజ్ (క్రిష్). ఇసుఫ్ ఖాన్. పాల్గొన్నారు

# పిజిఆర్ఎస్ లో వచ్చే అర్జీలను నాణ్యతగా పరిష్కారం చేయాలి

**.డిఆర్ఓ మధుసూదన్ రావు.**



**రాయచోటి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పి జి ఆర్ ఎస్ లో వచ్చే అర్జీలకు నాణ్యతతో పరిష్కారం చూపాలని డిఆర్ఓ మధుసూదన్ రావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో నిశితంగా అర్జీలను పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలోగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. పిజిఆర్ఎస్ లో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు రాయచోట మండలం, చెన్నముక్కపల్లి గ్రామం పంచాయతీ పరిధిలోని దుళ్ల వారి పల్లె కు చెందిన నల్లమల రామయ్య నేను చాలా పేదవాడిని, నా కుటుంబ పోషణ కూడా చాలా కష్టంగా ఉన్నదని నాకు వృద్ధాప్య పెన్షన్ ఇప్పించవలసిందిగా అర్జీని సమర్పించారు.చిన్నమండలం మండలం, కేసాపురం గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డివారి పల్లి కు చెందిన ఆవుల హరి రెండు సంవత్సరాల క్రితం ప్రమాదం వల్ల నా ఎడమ కాలు పూర్తిగా నలిగిపోయిందని పూర్తిగా మంచానికే పరిమితమైన నని కావున మీరు నాకు వికలాంగుల పింఛన్ ఇప్పించ వలసిందిగా విజ్ఞప్తిచేసుకున్నారు.చిన్నమండెం మండలం, మల్లూరు కొత్తపల్లి గ్రామం నకు చెందిన ఇ. రామారావు నాకు ఇద్దరు కుమారులు ఉన్నారని ఒకరు తొమ్మిదో తరగతి, ఇంకొకరు 10వ తరగతి చదువుతున్నారని నా భార్య ఇ. రామంజులమ్మ అక్టోబర్ 4న మరణించడం జరిగిందని ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం అమౌంట్ ను మంజూరు చేయవలసిందిగా డిఆర్ఓ కు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కు పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో నాగభూషణం,ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మదనపల్లిలో గేమ్స్ పోటీలు ప్రారంభం



**మదనపల్లి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** మదనపల్లి మండలంలోని సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గేమ్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక మండలంలోని పాఠశాలల నుంచి సుమారు 360 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. మొదటి రోజున అండర్ 14, అండర్ 17 బాల, బాలికల విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, చెస్ వంటి క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమాన్ని సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేశారు. ఈ పోటీలు యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంతో పాటు, క్రమశిక్షణ, సమన్వయం వంటి గుణాలను పెంపొందించేందుకు దోహదపడతాయని ఆయన తెలిపారు. పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి.

## సుండుపల్లి లో అల్లుడు అదరహో

**సర్కిల్ లో చమర్తి సందడి**




**సుండుపల్లి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** సుండుపల్లి అల్లుడు మా రాజు అంటున్న ప్రజలు బ్రహ్మ రథం పడుతున్న మహిళలు, తెలుగు తమ్ముళ్లు అత్తారింటిలో సత్తా చూపుతున్న జగన్ రాజు భారీ గజమాలతో సుండుపల్లి సర్కిల్ లో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి కి ప్రజల స్వాగతంమహా మంగళ హారతులతో మహిళలు ప్రేమాభిమానాలుపసుపు మయం అయిన సుండుపల్లి సర్కిల్ హోరెత్తుతున్న స్వాగతాలుజన హోరు తో వీధులన్నీ పసుపుమయంసుండుపల్లి లో జగన్ రాజు పై ఉప్పొంగిన ప్రేమ మా అల్లుడు బంగారం అంటూ జై తెలుగు దేశం,జై జగన్ రాజు,జై చంద్రబాబు,జై లోకేష్ అంటూ హోరెత్తుతున్న నినాదాలు.

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం




**తాళ్లపూడి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి న్యూస్** ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో తాళ్లపూడి మండలం రావూరు పాడు గ్రామ రైతు సేవా కేంద్రం వద్ద సోమవారం వివిధ రకాల ఉద్యాన పంటల పై రైతులకు శిక్షణాకార్యక్రమంఏర్పాటుచేశారు. ఈ శిక్షణ కార్యక్రమాని కి కొవ్వూరు అరటి పరిశోధన శాస్త్రవేత్త డా.రవీంద్ర కుమార్ మరియు ఉద్యాన శాఖ అధికా రి డి.సుధీర్ కుమార్ రైతులకు అరటి మరియు కంద, బొప్పాయి,కూరగాయ పంటల పెంపకంపై కొన్ని మెలుకువలను రైతుల కుసూచించారు.ఎరువులయాజమాన్యం మరియు చీడపీడల మరియు తెగుళ్ల గురించి మరి యు అరటి నాటినపుడు తీసు కోవలసి న జాగ్రత్తలు గురించి వివరించారు. అలాగే రైతులకు 90 శాతం సబ్సిడీ మీద డ్రిప్పు లు మరియు రాయితీ పై విత్త నాలు ఇవ్వడం జరుగుతుంద న్నారు. ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేయించుకోవాలన్నా రు.ఈ కార్యక్రమం లో ఎంపీటీ సీ వీరాహరి బాబు, క్లస్టర్ ఇం చార్జ్ సిద్దా. దుర్గాప్రసాద్, సి ద్దా.రామ కృష్ణ , మరియు ఉ ద్యాన మరియు వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొ న్నారు

## ఆరేళ్ళ బాలికపై 12 ఏళ్ళ బాలుడు లైంగిక దాడి



**తంబళ్ల పల్లి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లాలో సోమవారం అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. తంబళ్లపల్లె మండలంలో ఓ ఆరేళ్ళ బాలికపై అదే ఊరికి చెందిన 12 ఏళ్ళ బాలుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తండ్రి ఫిర్యాదుతో ఘాతకానికి పాల్పడ్డ యువకుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు తంబళ్లపల్లె ఎస్ఐ. ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. బాధిత బాలికను మదనపల్లె జిల్లా ఆస్పత్రికి, వైద్య పరీక్షల నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అవోపా వారిచే అమ్మవారిశాలలో ఉచిత హోమియోపతి క్యాంప్



**బద్వేల్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోనీ అవోపా వారిచే అమ్మవారిశాలలో ఉచిత హోమియో క్యాంప్, పెన్షన్లు పంపిణీ, దసరా వస్త్రాల పంపిణీ, పెన్షన్ దారులకు అల్పాహారం ఇవ్వడంయినది ఈ ప్రోగ్రాము అవోపా ప్రెసిడెంట్ రెడ్డయ్య, ట్రెజరర్ తులసి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమరళ్ళపుటి ప్రసాద్ విచ్చేసి వారి చేతుల మీదుగా ఓల్డ్ ఏజెన్షన్ పంపిణీ చేశారు. పేదవారికి దసరా బట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు రిసెర్ ఫార్మసీ అధినేత మదల్లపల్లిసూర్యమోహన్ హైదరాబాద్ వారి మందులు ఉచితముగా పంపిణీ చేశారని తెలిపారు డాక్టర్ నాగ శివాని అక్కడికి విచ్చేసిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగినటువంటి మందులను ఉచితముగా అందజేశారు ఈ అవోప ద్వారా ఎంతో మంది పేదవారికి ఉచిత హోమియోపతి మందులను మరియు వారికి దుస్తులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు మన బద్వేల్ అవోప వారి ద్వారా స్టేట్ అవోప ఎడ్యుకేషన్ వారిచే రూ25000 వేల రూపాయలు పొందినట్లు చీతిరాల శివ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసి వెంకట శివ నారాయణ, విశ్వనాధుల శ్రీరాములు, యల్లనూరువెంకటరమణ మహిళా విభాగం వారు సుధారాణి,సునీత,స్వర్ణ , ధనలక్ష్మి, డాక్టర్ నాగ శివాని తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా ఎరువులు లభించక, బ్లాక్ మార్కెట్ లో కొనలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు



ప్రభుత్వానికి వినతి పత్రం అందచేసిన కాంగ్రెస్ నాయకులు




**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** గత రెండు వారముల నుండి రాష్ట్రం లో రైతులు యూరియా ఎరువులు లభించక, బ్లాక్ మార్కెట్ లో కొనలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనిపై కడప కలెక్టర్ కార్యాలయం నందు నిరసన కార్యక్రమం చేపట్టి అధికారులతో కలసి వినతి పత్రం సమర్పించిన కిస్సాన్ సెల్ కడప జిల్లా అధ్యక్షులు చిన్న రామిరెడ్డి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ ధ్రువకుమార్‌రెడ్డి ,కమలా పురం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అశోక్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అలీఖాన్, డీసీసీ ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ ,మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, హరి ప్రసాద్,హమీద్,తధితరులు

# అన్నమయ్య జిల్లా డిఆర్ఓ గారికి నేడు పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ లో వినతి పత్రం

శెట్టిపల్లి సాయికుమార్ ఎక్స్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు

**రాయచోటి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా రాయచోటి సరస్వతి నగర్ శ్రీ చౌడేశ్వరమ్మ డ్వాక్రా గ్రూప్ లో 11.1.2024వ తేదీన 12 లక్షల రూపాయలు డ్వాక్రా మహిళలకు లోన్ మంజూరు అయినది. డ్వాక్రాలో పదిమంది సభ్యులు నిబంధనల ప్రకారం ఉండాలి కానీ ఈ గ్రూపులో మాత్రం 9 మంది మాత్రమే ఉండారని చెప్తున్నారు. అయితే 12 లక్షల రూపాయల లో ఒక్కొక్కరికి 97,000 మాత్రమే అకౌంట్లో డబ్బులు జమ చేశారు. ఒక సభ్యురాలి డబ్బులు ఏమయ్యాయో తెలియడం లేదు. మిగిలిన 3,27000 డబ్బులు ఏమి చేశారు అదేవిధంగా నెలవారి డాక్రాలో కట్టాల్సినటువంటి డబ్బులు కూడా ఒక నెలలో ఒకలాగా ఇంకొక నెలలో మరొక లాగా డబ్బులు కడుతున్నారు. ఎందుకు ఈ విధంగా కడుతున్నారో అర్థం కాని పరిస్థితి 12 లక్షలు లోను కు ముందు 15800 పొదుపు కోసం మరియు 12 లక్షలు రావాలంటే పాత గ్రూపు ఉండాలని డబ్బులు కట్టించుకున్నారు. మిగతా డబ్బులు ఎక్కడికి పోయిందని అడిగితే పొంతన లేని సమాధానం చెబుతున్నారు ఇలా మరెన్నో గ్రూపులలో జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి శ్రీ చౌడేశ్వరమ్మ డ్వాక్రా గ్రూప్ తీర్మానంపై సంతకాలు పెట్టాలని, మరియు ఈ గ్రూపును తొలగిస్తున్నామని బెదిరిస్తున్న గ్రూప్ ఆర్ పిఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి. మెప్మా సిబ్బంది అండదండలు ఉన్నాయి. తక్షణం గ్రూప్ సంబంధించిన మినిట్స్ బుక్కులను మరియు 12 లక్షల డబ్బును ఎంత ఎవరెవరికి అకౌంట్లోకి పంపారు పరిశీలన చేసి మిగిలిన డబ్బులు. డ్వాక్రా డాక్యుమెంట్స్ అన్నింటిపై సమగ్ర విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం డ్వాక్రా సభ్యులు వారి భర్తలు,



రామాంజి, శీను ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భగత్ సింగ్ నగర్ వాసుల నోటీసులకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా





ఈధర్నా కార్యక్రమానికి సానుకూలంగా స్పందించిన బద్వేల్ ఆర్డీవో శాశ్వతమైన పరిష్కారం చేస్తామంటూ హామీ

భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న పేద ప్రజల పైన వైసీపీ నాయకులు కక్ష సాధింపు చేయడం తగదు

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

**బద్వేల్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న పేద ప్రజల సమస్యల పైన స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించి భగత్ సింగ్ నగర్ కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందని గత 11 సంవత్సరాలుగా పేద ప్రజలు ఎందుకు పనికిరాని అటువంటి స్థలాన్ని పునరావాసంగా ఏర్పాటు చేసుకొని నేడు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పక్క గృహాలు నిర్మించుకొని కూలినాలి చేసుకొని జీవిస్తా ఉంటే నేడు రెవెన్యూ అధికారులు నోటీసుల పేరుతో భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని కొంతమంది వైసీపీ నాయకులు దాన్ని కాజేయాలనేటువంటి ఉద్దేశంతో కోర్టులో ఉన్నాయంటూ కోర్టును ఆశ్రయించడం తమకు తగదని పేద ప్రజల పైన ఎందుకంత వైసీపీ నాయకులకు పగ ఉందో అర్థం కాలేదని ఆ నాయకుల ఇల్లులు కూడా చెరువు పోరంపోకులోనే నిర్మించుకున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా ఇలాంటి కార్యక్రమాలు వైసిపి నాయకులు మానుకోవాలని ప్రజల సమస్యల పట్ల పేద జనాలకు మేలు చేకూర్చే విధంగా ఆలోచించాలి తప్ప పేద ప్రజలను ఇబ్బంది పెట్టి వారి నోరు కొట్టాలని చూస్తే కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని ఎంతటి ఉద్యమానికైనా వెనకాడమని ఆయన అన్నారు. 11 సంవత్సరాలుగా కాపురం ఉంటున్న భగత్ సింగ్ నగర్ వాసులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని అలాంటి చర్యలు రెవెన్యూ అధికారులు చేపట్టాలని కాదు కూడదు అంటే మాత్రం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ బద్వేల్ పట్టణ కార్యదర్శి. పి బాలు పట్టణ సహాయ కార్యదర్శులు నల్లి పోగు నాగేశం పొంగూరు నాగరాజు ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ గూడూరు పెంచలయ్య విజయమ్మ జి ఎల్ నరసింహా నాగేష్ శాఖా కార్యదర్శులు నాగ సుబ్బయ్య రమణయ్య సుబ్బారెడ్డి వెంకటయ్య నాయకులు సంజీవ్ ఏసన్న వెంకటేశు మరియు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని శాపంగా మారిన జీవో 21,31 ను,రద్దు చేయాలని

ఏపీ ఆటో వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో

**(ప్రజా జ్యోతి న్యూస్) వెల్దుర్తి సెప్టెంబరు 15** కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు ఏసయ్య ఆధ్వర్యంలో వెల్దుర్తి పాత బస్టాండ్ సర్కిల్లో ఆటో కార్మికులు నిరసన తెలియజేయడమైనది ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బి మాధవస్వామి మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన వాహన మిత్ర లబ్ధిదారులకు ఎటువంటి షరతులు లేకుండా పథకాన్ని అమలు చేయాలని శ్రీ శక్తి పథకం ఫ్రీ బస్సు వల్ల నష్టపోతున్న ఆటో కార్మికులకు నెలకు5000 రూపాయలు ఆటో కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ లతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పరిధిలో తీసుకురావాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆటో కార్మికులు.ఎన్ గిరి సిపిఐ పట్టణ కార్యదర్శి. మబ్బులు నారాయణ మధు సూరి మినీ ఆటో కార్మికులు చెరుకులపాడు క్రిష్ణగిరి బొమ్మిరెడ్డి పల్లె లద్దగిరి మొదలగు ఆటో స్టాండ్ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




## ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థినికి..

ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు



**కాకినాడ జిల్లా,సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో బిఆర్కే రాజు కన్వెన్షన్ సెంటర్లో ఆదివారం నిర్వహించిన ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ చాటి ప్రతిభ అవార్డులు, సర్టిఫికెట్లు అందుకున్నారు.ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని వి.పావని అలాగే విద్యార్థులు ఎస్ సూర్య, ఎస్ కార్తీక్, బి.చైతన్యలు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు శ్రీ భారతి విద్యా నికేతన్ కరాటే మాస్టర్ పి.బుజ్జి తెలియజేశారు.ఈ కరాటే పోటీల్లో ప్రథమ,ద్వితీయ స్థానంలో అవార్డులు గెలుచుకున్న విద్యార్థులను శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యార్థి లావణ్య మృతి పై తక్షణం

విచారణ జరిపి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఎక్స్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యుడు శెట్టిపల్లి సాయికుమార్ డిమాండ్



**రాయచోటి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని ఎన్జీవో కాలనీలో 8వ తరగతి చదువుతున్న లావణ్య (13) అనే విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. రాయచోటి మండల పరిధిలోని ఎండపల్లి గ్రామం కొత్తపల్లి కు చెందిన రేకులకుంట మల్లికార్జున, అంజలి దంపతులు గత కొన్నేళ్లుగా రాయచోటిలో నివాసం ఉంటూ పిల్లలను చదివించుకుంటున్నారు. మల్లికార్జున బేల్దారి పనులు చేసుకుంటూ ఉండగా అతని భార్య అంజలి ఇండ్లలో పనులకు వెళ్తుంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు కలరు. వీరంతా కొత్తపేట రామాపురంలోని జడ్పీ హై స్కూల్ లో చదువుతున్నారు. వీరిలో పెద్ద పాప లావణ్య 8వ తరగతి చదువుతోంది. లావణ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని చనిపోయిందని వారి కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కుటుంబ సభ్యులు గుట్టు చప్పుడు కాకుండా లావణ్య మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఎక్స్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యుడు డిమాండ్ చేశారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో తుని నుంచి బైక్ జాత ప్రారంభ..

కత్తిపూడిలో స్వాగతం పలికిన ప్రత్తిపాడు యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు



**కాకినాడ జిల్లా,సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఈ బైక్ జాత పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి గోపి మూర్తి మరియు యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ బైక్ జాత తుని నుంచి ప్రారంభ ఏలేశ్వరం వరకు చేరుకుంది. ఈ బైక్ జాతా కు కత్తిపూడిలో స్వాగతం పలికి ప్రత్తిపాడు యుటిఎఫ్ మండలాధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు ఈ బైక్ జాత నేటి నుండి ఈనెల 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు, బోధనేతర పనులు రద్దు ఆర్థిక డిమాండ్లపై బైక్ జాతా నిర్వహిస్తున్నట్లు పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపి మూర్తి తెలియజేశారు .ఈ బైక్ జాత తుని నుంచి అన్నవరం, కత్తిపూడి, వయా పిఠాపురం, కాకినాడ, మీదుగా సామర్లకోట, పెద్దాపురం, జగ్గంపేట ఏలేశ్వరం వరకు చేరుకున్నట్లు యుటిఎఫ్ నాయకులు తెలియజేశారు. అలాగే దీనిపై ఈ నెల 25న విజయవాడలో రణభేరి భారీ బహిరంగ సభ కూడా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు

## దోమలను నివారించండి - సంపూర్ణ ఆరోగ్యవంతులుకండి



**బద్వేల్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్)** దోమలను నివారించి సంపూర్ణ ఆరోగ్యవంతులు కావలని సబ్ యూనిట్ అధికారి ఐ. సుబ్బ రాయుడు అన్నారు. పట్టణంలోని సోమవారం విద్యానగర్ , మహబూబ్ నగర్ సి హెచ్ సి పరిధిలోని మురికి నీరు కుంటలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దోమ నీటిలో గుడ్డుదశ , లార్వా దశ, పిపా దశను ఆయిల్ బాల్స్ పూర్తిగ నివారించడం జరుగుతుందన్నారు ధీని వలన దోమలను ఉత్పత్తి కాకుండ పూర్తిగా అరికట్టచ్చున్నారు ఫ్రైడే , డ్రై డే కాక ప్రతి రోజు ఇంటి పరిసరలను శుబ్రం చేసుకోవాలన్నారు . టైర్లు కొబ్బరి బొండాలు, వాడని రోళ్ళు , కుండలు, డ్రమ్ములు కూలర్లలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు అలాగే వైద్య సిబ్బంది ప్రతి రోజు లార్వా సర్వే, జ్వరం సర్వే లు నిర్వహించడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరు దోమల నివారణకు చర్యలు తీసుకుంటే పూర్తిగా అరికట్టొచ్చున్నారు. ప్రభుత్వ అసుపత్రులలో మేరుగైన వైద్యం ఉందని ప్రైవేట్ ఆసుపత్రులకు పోయి వేల రూపాయాలు పోగోటుకోవద్దని అన్నారు.అలాగే పాఠశాలలు, అంగనవాడీ, హాస్టళ్లలో బోజనాలను పరిశీలించి శుభ్రత పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో హెల్త్ అసిస్టెంట్లు వీరి.జనార్ధన్ రావు, శ్రీ రామయ్య , వెంకటసుబ్బయ్య సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, ఏఎన్ఎం లు ఆశలు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com